# జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

జనం రిపోర్టర్ జనశ్రేయస్సే మా బాధ్యత



విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు

ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను.

అంకిత భావంతో పనిచేయుటకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948



సంపుటి : 01 సంచిక : 310, ఎడిటర్: మార్పు సాయి కుమార్ పేజీలు : 08, వెల రూ. 5రూ/ శుక్రవారం -14 - మార్చి - 2025

Published From, Guntur : Circulatedat,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna,Kurnool ,Srikakulam, Prakasam, Nellore, Chittoor,, Kadapa, Anantapuram, Hyderabad


# తెలంగాణలో నిర్వహించే సమ్మిట్‌కు బరాక్ ఒబామా

- ఏప్రిల్‌లో భారత్ సమ్మిట్ నిర్వహించనున్నట్లు వెల్లడి
- గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందన్న రేవంత్ రెడ్డి
- తెలంగాణకు రావాల్సిన నిధుల గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని విమర్శ
- మెట్రో రైలు హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్ అన్న రేవంత్ రెడ్డి




హైదరాబాద్ : తెలంగాణలో 'భారత్ సమ్మిట్' పేరిట ఒక కార్యక్రమం నిర్వహిస్తున్నామని, ఈ సమ్మిట్‌కు అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తదితరులు హాజరయ్యే అవకాశముందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఏప్రిల్‌లో మూడు రోజుల పాటు నిర్మహించే ఈ సమ్మిట్‌కు అరవై దేశాల నుండి ప్రతినిధులను ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. విదేశాంగ శాఖ అనుమతుల కోసం కేంద్ర మంత్రి జైశంకర్‌ను కలవనున్నట్లు చెప్పారు. గవర్నర్ ప్రసంగంపై చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ రాలేదని రేవంత్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో జరిగే చర్చకు ఆయన హాజరు కావాలని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వచ్చాక నిరుద్యోగాన్ని 8.8 శాతం నుండి 6.1 శాతానికి మిగతా..2లో

## అమరావతి రైతులకు అండగా నిలిచా.. కేసులు పెట్టినా వెనకడుగు వేయలేదు



- బీఆర్ నాయుడుని సన్మానించిన అమరావతి రైతు ఐకాస
- ఉద్యమం సమయంలో చంద్రబాబు సూచనతో అమరావతి రైతులతో సమావేశమయ్యానన్న బీఆర్ నాయుడు
- అమరావతిలాంటి ఉద్యమాన్ని తాను ఇప్పటి వరకు చూడలేదని వ్యాఖ్య

## తెలంగాణ చరిత్ర క్షమించని ఘోరమైన పాపం మూటగట్టుకున్నావు




హైదరాబాద్: సర్కారుని నడపలేని సన్నాసికి ఎందుకంత అహంకారం అంటూ సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. స్టేచర్ లేకున్నా పేమెంట్ కోటాలో పదవి దక్కడంతో మిగతా..2లో

## చంద్రయాన్-4కి మార్గం సుగమం..! విజయవంతంగా స్పాడెక్స్ శాటిలైట్స్‌ని అన్‌డాక్ చేసిన ఇస్రో..!




న్యూఢిల్లీ : హెూలీ పండుగకు ముందు ఇస్రో దేశ ప్రజలకు శుభవార్త చెప్పింది. స్పాడెక్స్ ఉపగ్రహాన్ని విజయవంతంగా అన్‌డాక్ చేసినట్లు ప్రకటించింది. దాంతో చంద్రయాన్-4 మార్గం సుగమం అయ్యింది. అంతరిక్షంలో ఉపగ్రహాలను కలిపే ప్రక్రియను డాకింగ్‌గా పిలుస్తారు. వాటిని మళ్లీ వేరే చేసే ప్రక్రియనే అన్‌డాకింగ్ అంటారు. ఇస్రో గతేడాది డిసెంబర్ 30న శ్రీహరికోటలోని సతీశ్ ధావన్ స్పేస్ సెంటర్ నుంచి స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పాడెక్స్) మిషన్‌ను ప్రారంభించింది. ఈ మిషన్ విజయవంతం కావడంతో స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4 తదితర మానవ అంతరిక్ష కార్యకలాపాలకు మార్గం సుగమం కానున్నది. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ ఇస్రోను అభినందించారు. మిగతా..2లో

## రూపాయి కరెన్సీ సింబల్ ఎత్తేసిన స్టాలిన్ సర్కారు.. రాష్ట్ర బడ్జెట్ లోగోలో కొత్తగా తమిళ అక్షరం




చెన్నై: తమిళనాడు సర్కారు, కేంద్రం మధ్య హిందీ భాషా అంశంపై ఘర్షణ కొనసాగుతున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో తమిళనాడు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. రాష్ట్ర బడ్జెట్ లోగోలో భారీ మార్పు చేసింది. బడ్జెట్ లోగోలో ఉండే రూపాయి గుర్తు స్థానంలో.. తమిళ సింబల్ ను చేర్చింది.

## విద్యార్థులకు గుడ్ న్యూస్.. ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు




హైదరాబాద్: : వేసవి ప్రారంభం నుంచే ఎండలు మండుతున్నాయి. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ పాఠశాల విద్యార్థులకు గుడ్ న్యూస్ చెప్పింది. ఈనెల 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు విద్యాశాఖ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రైవేట్ స్కూళ్లు మిగతా..2లో

## నన్ను ప్రపంచబ్యాంకు జీతగాడు అన్నారు: చంద్రబాబు

- విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనన్న చంద్రబాబు
- దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని వెల్లడి
- 1988లోనే విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామన్న సీఎం





అమరావతి : విద్యుత్ రంగంలో సంస్కరణలు తీసుకొచ్చిన తొలి ప్రభుత్వం టీడీపీ ప్రభుత్వమేనని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. 1988లో విద్యుత్ సంస్కరణలు తీసుకొచ్చామని... విద్యుత్ రంగాన్ని జనరేషన్, డిస్ట్రిబ్యూషన్, ట్రాన్స్ మిషన్ గా విభజించామని చెప్పారు.

# కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాం

### సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్ల మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే

- వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ
- రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నాం
- ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ...
- గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాం
- విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం
- దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుంది
- ఇదే లక్ష్యం... 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుంది



అమరావతి : ప్రపంచ వ్యాప్తంగా ఎక్కడైనా విద్యుత్ వినియోగం ఆధారంగానే ప్రజల అభివృద్ధిని లెక్కిస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. ఏపీ శాసనసభలో విద్యుత్ రంగంపై లఘు చర్చలో సీఎం మాట్లాడుతూ.. కొన్నేళ్లుగా విద్యుత్ రంగంలో విప్లవాత్మకమైన మార్పులు వచ్చాయన్నారు. గతంలో కరెంటు కోతల సమయంలో రైతుల అవస్థలు ప్రత్యక్షంగా పరిశీలించానని.. రైతుల ఇబ్బందులు చూసాక పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. విద్యుత్ సంస్కరణలు అమలు చేసేందుకు ప్రయత్నిస్తే ప్రపంచ బ్యాంకు జీతగాడని అవహేళన చేశారన్నారు. అప్పుడే డిస్కమ్‌లు, నియంత్రణ మండలి, ఎనర్జీ ఆడిటింగ్ అనేది మొదలు పెట్టామన్నారు. గతంలో ట్రాన్స్ మిషన్ నష్టాలు 23 శాతం అని దేశంలో తొలిసారి నిర్ధారించింది కూడా ఏపీనే అని అన్నారు. విభజన తర్వాత కరెంటు మిగతా..2లో

*టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు.*



## పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజ




- బీఆర్ఎస్, కేసీఆర్ పై నిప్పులు చెరిగిన సీఎం
- నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది
- కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి
- రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి
- గాంధీ కుటుంబంతో తనకు విభేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్ రెడ్డి..

## హైదరాబాద్ లో మందుబాబులకు బ్యాడ్ న్యూస్, ఈ నెల 14న వైన్ షాపులు బంద్




హైదరాబాద్ : : హైదరాబాద్ లో మందుబాబులకు బ్యాడ్ న్యూస్. హెూలీ పండుగ నేపథ్యంలో ఈ నెల 14వ తేదీ ఉదయం 6 గంటల నుంచి

## నాగం గారూ... ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది? : సీఎం చంద్రబాబు ఆత్మీయ పలకరింపు

- ఏపీ అసెంబ్లీలో చంద్రబాబును కలిసిన తెలంగాణ సీనియర్ నేత జనార్ధన్ రెడ్డి
- ఏపీలో వైఎస్ హయాంలో ఓబులాపురం గనుల దోపిడీపై టీడీపీ తరపున నాగం పోరాటం
- ఈ క్రమంలో ఆయనపై పలు కేసులు నమోదు
- ఆ కేసులను ఈరోజు కొట్టివేసిన విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టు
- కోర్టుకు హాజరైన తర్వాత చంద్రబాబును కలిసిన నాగం జనార్ధన్ రెడ్డి




అమరావతి : తెలుగుదేశం పార్టీలో సుదీర్ఘ కాలం పనిచేసిన సీనియర్ నేత, మాజీ మంత్రి నాగం జనార్ధన్ రెడ్డి ఏపీ సీఎం చంద్రబాబు నాయుడును అసెంబ్లీలో కలిశారు.

## నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా? విపక్షాల అభ్యంతరం అందుకేనా?

న్యూఢిల్లీ : వచ్చే ఏడాది దేశంలో నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా? అదే జరిగితే.. జనాభా ప్రాతిపదికనా? పాత లెక్కల ప్రకారమా? కేంద్రం తమ అభ్యంతరాలను పట్టించుకోకుండా ముందుకెళ్తే పోరుబాట తప్పదని హెచ్చరిస్తున్నాయి దక్షిణాది రాష్ట్రాలు. అంతే కాదు.. దండయాత్రకు వ్యూహాత్మకంగా పావులు కదుపుతున్నాయి.దేశంలో నియోజక వర్గాల పునర్విభజనకు మిగతా..2లో



## రూపాయి కరెన్సీ సింబల్ ఎత్తేసిన స్టాలిన్ సర్కారు..
# రాష్ట్ర బడ్జెట్ లోగోలో కొత్తగా తమిళ అక్షరం

మొదటి పేజి తరువాయి

తమిళ సింబల్ ఉన్న బడ్జెట్ ప్రతులను.. శుక్రవారం అసెంబ్లీలో ప్రజెంట్ చేయనున్నారు. నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ ప్రకారం త్రిభాషా విధానాన్ని అమలు చేయాలని కేంద్రం వత్తిడి తెస్తున్న విషయం తెలిసిందే. కానీ డీఎంకే నేతృత్వంలోని తమిళనాడు సర్కారు మాత్రం హిందీ భాషను మూడవ భాషగా నేర్చుకునేందుకు వ్యతిరేకిస్తున్నది. ఈ నేపథ్యంలో కేంద్రం, తమిళనాడు మధ్య వైరం నడుస్తోంది. అయితే రాష్ట్ర బడ్జెట్ ప్రతులపై ఉండే లోగోని హిందీ రూపాయి అక్షరాన్ని తీసి వేసి తమిళ లెటర్‌ను జోడించడం పట్ల విమర్శలు వస్తున్నాయి. సింబల్‌ను మార్చిన అంశంపై ఇప్పటి వరకు తమిళనాడు సర్కారు ఎటువంటి ప్రకటన చేయలేదు. కానీ స్టాలిన్ సర్కారు భిన్నంగా వ్యవహరిస్తోందని బీజేపీ ఆరోపించింది. యావత్ దేశానికి రూపాయి సింబల్ కామన్‌గా ఉంటుందని నారాయణన్ తిరుపతి పేర్కొన్నారు. లోగోలో పెట్టిన కొత్త సింబల్.. తమిళ అక్షరం రూ. రూపాయి అని పిలిచే పదంలో ఆ అక్షరం మొదలు వస్తుంది.

# విద్యార్థులకు గుడ్ న్యూస్..
# ఈ నెల 15 నుంచి ఒంటిపూట బడులు

మొదటి పేజి తరువాయి

ఉదయం 8 గంటలకు ప్రారంభమై.. మధ్యాహ్నం 12.30 గంటల వరకు తరగతులు జరుగుతాయి. ఏప్రిల్ 23 వరకు ఇలాగే స్కూళ్ల టైమింగ్స్ కొనసాగుతాయి. 10వ తరగతి పరీక్షలు జరిగే స్కూళ్లలో మధ్యాహ్నం ఒంటి గంట నుంచి సాయంత్రం 5 గంటల వరకు తరగతులు నిర్వహించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. మరోవైపు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రానూ ఎండల తీవ్రంగా నానాటికీ పెరుగుతుంది. దీంతో మార్చి 15 నుంచి ఒంటి పూట బడులు నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. ఇందుకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ ఇప్పటికే ప్రణాళికలు కూడా సిద్ధం చేసినట్లు సమాచారం. ఇక ఆ తర్వాత వేసవి సెలవులను ప్రకటించనుంది. ఈ వేసవి సెలవులు ఏప్రిల్ 23 నుంచి జూన్ 11 వరకు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. జూన్ 12 నుంచి 2025-26 విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది.

## నన్ను ప్రపంచబ్యాంకు జీతగాడు అన్నారు: చంద్రబాబు

మొదటి పేజి తరువాయి

ఎనర్జీ ఆడిటింగ్ ను తీసుకొచ్చామని... దేశంలో కరెంట్ కొరత లేని ఏకైక రాష్ట్రంగా ఏపీని తయారు చేశామని తెలిపారు. అసెంబ్లీలో ఇంధన శాఖపై జరిగిన చర్చలో మాట్లాడుతూ ఆయన ఈ మేరకు వివరాలను వెల్లడించారు. వ్యవసాయానికి వినియోగించే విద్యుత్ కు ఛార్జీలను యూనిట్ చొప్పున వసూలు చేసే పరిస్థితి ఉండేదని... ఆ పరిస్థితి నుంచి శ్లాబ్ రేటుతో రైతులను ఆదుకున్నది టీడీపీ ప్రభుత్వమేనని చెప్పారు. 2014లో రాష్ట్రంలో 22.5 మిలియన్ యూనిట్ల కొరత ఉండేదని... 2014 డిసెంబర్ కు ఎక్కడా కరెంట్ కొరత లేకుండా చేశామని, 2018 నాటికి మిగులు విద్యుత్ ఉన్న రాష్ట్రంగా తీర్చిదిద్దామని తెలిపారు. వ్యవసాయానికి 9 గంటల విద్యుత్ ఇస్తున్నామని గర్వంగా చెపుతున్నానని అన్నారు. మీటర్ రీడింగ్ కోసం స్పాట్ బిల్లింగ్ తీసుకొచ్చామని తెలిపారు. తనను ప్రపంచబ్యాంకు జీతగాడు అని విమర్శలు చేశారని చెప్పారు.

# పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజ

ఢిల్లీ: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రావాల్సింది తెలంగాణ అసెంబ్లీ లో గవర్నర్ ప్రసంగానికి కాదని, చర్చకు అంటూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.చర్చకు రాకుండా గవర్నర్ ప్రసంగానికి వస్తే అర్థం ఏంటని ప్రశ్నించారు. కేసీఆర్ వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు.ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో కేసీఆర్ ఒక్క పాలసీ తేలేదన్నారు. తెలంగాణలో తాను చేసినన్ని పాలసీలు ఎవ్వరూ చేయలేదని పేర్కొన్నారు. నిరుద్యోగాన్ని 8.8 నుంచి 6.1 శాతానికి తగ్గించిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ అధికారం చేపట్టి నాటి నుంచి రూ.2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తెలంగాణకి తెచ్చినట్లు వెల్లడించారు. పన్ను వసూళ్లలోనూ తెలంగాణ రాష్ట్రం ముందంజలో ఉందంటూ రేవంత్ తెలిపారు. రైతుల పొలాలు ఎండిపోతుంటే, టన్నెల్ లో ప్రాణాలు పోతుంటే, ప్రజలు కష్టాల్లో ఉంటే బీఆర్ఎస్ నేతలు డ్యాన్సులు వేస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని, ఫొటోలు దిగి చూపించాల్సిన అవసరం లేదంటూ సీఎం రేవంత్ అన్నారు. తానేవరూ తెలికుండానే పీసీసీ, ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించారా? అంటూ ప్రతిపక్షాలను ప్రశ్నించారు. గాంధీ కుటుంబంతో తనకు విభేధాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పారు రేవంత్. తెలంగాణ సీఎంగా ఉన్నా కాబట్టే రాష్ట్రంలో తనను ప్రశ్నిస్తున్నారని, అలాగే కేంద్రమంత్రిగా కిషన్ రెడ్డి ఉన్నారు కాబట్టే ఆయన్నీ రాష్ట్రానికి కేంద్రం నుంచి రావాల్సిన అంశాలపై ప్రశ్నిస్తున్నారని అన్నారు.మిగతా రాష్ట్రాల కేంద్రమంత్రులు వారివారి రాష్ట్రాలకు కావాల్సినవన్నీ సాధించుకుంటున్నారని, కానీ కిషన్ రెడ్డి మాత్రం తెలంగాణకు రావాల్సిన ప్రాజెక్టులు, నిధుల గురించి పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. తాను ఆరు గ్యారెంటీలు అడగడం లేదని, తెలంగాణకు ప్రధాని ప్రకటించిన రీజనల్ రింగ్ రోడ్డు, మెట్రో, మూసీ, కేంద్ర ప్రాజెక్టులు మాత్రమే అడుగుతున్నట్లు చెప్పుకొచ్చారు. మెట్రోకి క్యాబినెట్ అనుమతి వస్తే పనులు ప్రారంభించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు చెప్పుకొచ్చారు. హైదారాబాద్ గేమ్ ఛేంజర్ మెట్రో అంటూ రేవంత్ చెప్పుకొచ్చారు

# హైదరాబాద్ లో మందుబాబులకు బ్యాడ్ న్యూస్, ఈ నెల 14న వైన్ షాపులు బంద్

మొదటి పేజి తరువాయి

సాయంత్రం 6 గంటల వరకు వైన్ షాపులు మూసివేయనున్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధిలో మద్యం, కల్లు దుకాణాలతో పాటు బార్ అండ్ రెస్టారెంట్లు మూసివేయాలని పోలీస్ శాఖ ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాలను ఉల్లఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. హైదరాబాద్ లో హోలీ పండుగను ఎంతో వైభవంగా జరుగుపుకుంటారు. చిన్న, పెద్ద అంతా వీధుల్లోకి వచ్చి రంగులు పూసుకుంటూ ఆనందంగా గడుపుతారు. వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు చేపట్టింది పోలీస్ శాఖ. ముఖ్యంగా మద్యం దుణాకాలను మూసివేయాలని ఆదేశించింది. హోలీ పండుగ సందర్భంగా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతి భద్రతలకు భంగం వాటిల్లకుండా మద్యం దుకాణాలు మూసేయాలని వైన్స్ నిర్వాహకులకు పోలీసులు ఆదేశాలు జారీ చేశారు.

బీర్ల ధరలు పెంపు

తెలంగాణలో ఇటీవల బీర్ల ధరలను పెంచారు. బీర్ల ధరలను 15 శాతం పెంచుతూ తెలంగాణ బేవరేజెస్ కార్పొరేషన్ లిమిటెడ్ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ పెంచిన ధరలు ఫిబ్రవరి 11 నుంచి అమలులోకి వచ్చాయి. బీర్ల ధరల పెరుగుదలతో రాష్ట్ర ప్రభుత్వానికి రూ.700 కోట్లకు పైగా అదనపు ఆదాయం సమకూరుతోందని ఎక్సైజ్ శాఖ అంచనా వేసింది. లైట్ బీర్ల ధరలు రూ.150 నుంచి రూ.172కు పెరిగాయి. కింగ్ ఫిషర్ ప్రీమియం రూ.160 నుంచి రూ.184కు, బడ్వైజర్ లైట్ రూ.210 నుంచి రూ.241.5కు, కింగ్ ఫిషర్ అల్ట్రా మ్యాక్స్ రూ.220 నుంచి రూ.253కు, బడ్వైజర్ మ్యాగ్నమ్ రూ.220 నుంచి రూ.253, టుబోర్గ్ స్ట్రాంగ్ రూ.240 నుంచి రూ.276కు పెరిగాయి.

## నాగం గారూ... ఎలా ఉన్నారు? ఆరోగ్యం ఎలా ఉంది?
# : సీఎం చంద్రబాబు ఆత్మీయ పలకరింపు




మొదటి పేజి తరువాయి

చాలాకాలం తరువాత తనను కలిసిన నాగంను సీఎం చంద్రబాబు ఆప్యాయంగా పలకరించారు. నాగం గారూ... ఎలా ఉన్నారు... ఆరోగ్యం ఎలా ఉంది... చాలా రోజులు అయ్యింది కలిసి అంటూ ఆత్మీయంగా పలకరించారు. పిల్లలు ఏం చేస్తున్నారు అని ఆరా తీశారు. నాగం కుటుంబ యోగక్షేమాలు తెలుసుకున్న చంద్రబాబు... ఆరోగ్యం కాపాడుకోవాలని ఆయనకు సూచించారు. ఓబులాపురం మైనింగ్ అంశంలో ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం నేతలు చేసిన ఉద్యమాలపై నాడు కేసులు నమోదు అయ్యాయి. ఆ కేసుల విచారణలో భాగంగా విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టుకు నాగం జనార్థన్ రెడ్డి గురువారం హాజరయ్యారు. ఆనాటి కేసులను ఎట్టకేలకు కొట్టివేయడంపై చంద్రబాబు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా జనార్థన్ రెడ్డి అసెంబ్లీలోని సీఎం ఛాంబర్‌లో చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిశారు. భేటీ సందర్భంగా ఇరువురు నేతలు పలు పాత ఘటనలను గుర్తుచేసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో నాడు చేసిన ప్రజా పోరాటాల గురించి చర్చించుకున్నారు. నాగం ఫైర్ బ్రాండ్‌గా ఉండేవారని... పార్టీ ఆదేశిస్తే దూసుకుపోయేవాళ్లని ఈ సందర్భంగా సీఎం అన్నారు. ఎంతో ఎమోషన్‌గా ఉండేవారంటూ నాటి ఘటనలను ప్రస్తావించారు. నాలుగవసారి ముఖ్యమంత్రిగా చంద్రబాబును చూడడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని నాగం వ్యాఖ్యానించారు. రెండు తెలుగు రాష్ట్రాలు బాగుండాలి... తెలుగు ప్రజలు అన్ని రంగాల్లో విజయాలు సాధించాలనేదే తన అభిమతమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు.

# కరెంటు కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దాం

మొదటి పేజి తరువాయి



కోతలు లేని రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. టీడీపీ హయాంలో చేసిన విద్యుత్ సంస్కరణలు వాడుకుని అప్పట్లో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ఎన్టీపీఎస్ లాంటి ప్రభుత్వ రంగ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్‌ను 83 శాతం పీఎల్ఎఫ్‌తో నడిపించామన్నారు. చాలా ప్రైవేటు సంస్థలకూ అది సాధ్యం కాదని.. ఈ పరిపాలనా మార్పులు ప్రజలు గుర్తించాలన్నదే తమ అభిప్రాయమన్నారు. గత 30 ఏళ్ల పాలనా సమయాన్ని బేరీజు వేసుకుంటే వాస్తవాలు వెలుగు చూస్తాయని తెలిపారు. విద్యుత్ మిగులు రాష్ట్రంగా ఉన్న ఏపీని లోటు పరిస్థితికి తీసుకెళ్లింది వైసీపీ ప్రభుత్వం అంటూ మండిపడ్డారు. పరిశ్రమలు కరెంటు వాడితే సర్చార్జి విధించిన పరిస్థితి గత ప్రభుత్వానిదన్నారు. 22.5 మిలియన్ యూనిట్ల విద్యుత్ కొరత రాష్ట్ర విభజన సమయంలో ఉందన్నారు.2018 నాటికి మిగులు విద్యుత్ రాష్ట్రంగా ఏపీని తీర్చిదిద్దామని తెలిపారు. ఏపీలో తలసరి విద్యుత్ వినియోగం 23 శాతం మేర పెరిగిందన్నారు. సౌర, పవన విద్యుత్‌ను 7700 మెగావాట్లు మేర ఉత్పత్తి చేసిన మొదటి రాష్ట్రం ఏపీనే అని చెప్పుకొచ్చారు. అయితే 2019-24లో అసమర్థ పాలన వల్ల రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులు వచ్చాయన్నారు. ఆలోచన లేకుండా వైసీపీ పీపీఏలను రద్దు చేసేసిందన్నారు. పీపీఏల రద్దు విషయం అంతర్జాతీయ అంశంగా మారిపోయిందన్నారు. దావోస్ లాంటి చోట కూడా పీపీఏలను రద్దు చేయటంపై చర్చ జరిగిందని తెలిపారు. ఒక వ్యక్తి ఈగో కారణంగా రాష్ట్ర ఖజానా నుంచి రూ.9 వేల కోట్లు పీపీఏలకు చెల్లించాల్సి వచ్చిందన్నారు. పోలవరం ప్రాజెక్టు ఆలస్యం వల్ల అందులో జల విద్యుత్ కేంద్రం ఆగిపోయి 960 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి రాలేదన్నారు. వైసీపీ హయాంలో 9 సార్లు విద్యుత్ ఛార్జీల పెంచి ప్రజలపై రూ.32 వేల కోట్ల భారం వేశారని మండిపడ్డారు. టారిఫ్ అడ్జస్ట్‌మెంట్, ఫ్యూయల్ సర్చార్జ్ , ట్రూ అప్ ఛార్జెస్, ఎలక్ట్రిసిటీ డ్యూటీ అని చెప్పి రూ. 32,166 కోట్లు ప్రజలపై భారం మోపారన్నారు. గత ప్రభుత్వంలో విద్యుత్ వినియోగం కూడా 4.6 శాతం మేర తగ్గిపోయిందని చెప్పారు. వినియోగదారులు, విద్యుత్ వ్యవస్థపైనా గత ప్రభుత్వం వేసిన భారం రూ.1 లక్ష కోట్లు అని తెలిపారు. విద్యుత్ రంగంలో వారసత్వంగా కొన్ని సమస్యలు కూటమి ప్రభుత్వానికి వచ్చాయన్నారు. సెకీ ద్వారా చేసుకున్న పవర్ సప్లై అగ్రిమెంటు రాష్ట్రానికి భారంగా మార్చేశారన్నారు. ఒకసారి సంతకాలు చేసిన తర్వాత ప్రభుత్వంగా దాన్ని వెనక్కు తీసుకోలేమన్నారు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నా వాటిని సరిచేసేందుకు ప్రయత్నాలు కూటమి ప్రభుత్వం చేస్తోందని వెల్లడించారు. భూతాపం వల్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి కోసం ప్రయత్నాలు ముమ్మరం అయ్యాయన్నారు. సౌర, పవన, పంప్డ్ స్టోరేజీ, బ్యాటరీ, బయోఫ్యూయెల్ ద్వారా ఉత్పత్తి అయ్యే విద్యుత్‌ను స్మార్ట్ గ్రిడ్ ద్వారా సరఫరా చేయాలని ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. విద్యుత్ రంగం విస్తృతంగా పెరిగినందున వ్యయం అనేది గణనీయంగా తగ్గాలన్నారు. గత ఐదేళ్లలో రూ. 5.16 పైసలు ప్రతీ యూనిట్ సగటు విద్యుత్ కొనుగోలు వ్యయం చేశారన్నారు. 2025 ఏప్రిల్ 1 నుంచి యూనిట్ కొనుగోలు వ్యయం రూ4.80కు తగ్గిస్తామన్నారు. వచ్చే విద్యుత్‌ను పొరుగు రాష్ట్రాలకు ఎగుమతి కోసం వినియోగిస్తామన్నారు. దేశం 500 గిగావాట్ల గ్రీన్ ఎనర్జీ ఉత్పత్తి చేస్తే ఏపీ ఒక్కటే 160 గిగావాట్లను ఉత్పత్తి చేస్తుందని ప్రకటించామన్నారు. పీఎం సూర్యఘర్ కింద ప్రతీ ఇంటిలోనూ విద్యుత్ ఉంటుందన్నారు. డెమాక్రాటైజేషన్ ఆఫ్ ఎనర్జీ అన్నది ఇప్పుడు ఓ కీలక విధానమని తెలిపారు. అలాగే ప్రోస్యూమర్ అన్నది ఇప్పుడు ఓ కొత్త పదమని, ప్రోడ్యూసర్ కమ్ కంజ్యూమర్‌గా ప్రతీ ఇల్లూ మారాలని ఆకాంక్షించారు. 2 కిలోవాట్ల సామర్థ్యంతో సౌర ఫలకాలను ప్రతీ ఇంటిపైనా ఏర్పాటు చేసుకోవాల్సి ఉందన్నారు. వందశాతం మేర సోలార్ రూఫ్ టాప్ విద్యుత్ ఉత్పత్తి రాష్ట్రంగా ఏపీ మారాలన్నారు. ప్రతీ నియోజకవర్గంలో కనీసం 10 వేల ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ రావాలని తెలిపారు. ప్రతీ ఇంటికీ 240 యూనిట్ల మేర విద్యుత్ ఉత్పత్తి అవుతుందని.. ప్రస్తుతం రాష్ట్రంలో సగటు వినియోగం 100 యూనిట్ల మేర ఉంటోందన్నారు. మిగతా విద్యుత్ అంతా డిస్కమ్‌లు కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాయని చెప్పారు. ఇదే లక్ష్యం... 20 ఏళ్ల పాటు ఉచితంగా విద్యుత్ వచ్చే పరిస్థితి ఉంటుందన్నారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, దేవాలయాల్లోనూ సౌర విద్యుత్ ఫలకాలు ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నామన్నారు. ఈ ఏడాది 20 లక్షల ఇళ్లపై ఈ తరహా రూఫ్ టాప్ సోలార్ కనెక్షన్లు పెట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. తద్వారా 1440 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి అయ్యే అవకాశం ఉంటుందన్నారు. అటు సోలార్ పంప్ సెట్ల వద్ద కూడా సౌర విద్యుత్ ఉత్పత్తికి అవకాశం ఉందన్నారు. రైతులు కూడా ఈ సౌర విద్యుత్ ఫలకాలను ఏర్పాటు చేసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. సబ్ స్టేషన్లను కూడా పెద్ద ఎత్తున ఏర్పాటు చేయడం ద్వారా పంపిణీ నష్టాలను అరికట్టేలా చర్యలు తీసుకుంటామన్నారు. ప్రస్తుతం విద్యుత్ సరఫరా, పంపిణీ నష్టాలు 9 శాతంగా ఉన్నాయన్నారు. మిగులు విద్యుత్‌ను గ్రిడ్‌కు అనుసంధానం చేసి ఇతర ప్రాంతాలకు సరఫరా చేస్తామని తెలిపారు. 960 మెగావాట్ల జల విద్యుత్ కూడా పోలవరం ప్రాజెక్టు ద్వారా అందుబాటులోకి వస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

## నియోజకవర్గాల పునర్విభజన ఖాయమేనా?
# విపక్షాల అభ్యంతరం అందుకేనా?

మొదటి పేజి తరువాయి

కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోంది. అయితే జనాభా ప్రాతిపదికన నియోజకవర్గాల పునర్విభజన చేస్తే దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదన బలంగా వినిపిస్తోంది. ఇప్పటికే తమకు తగిన నిధులు కేటాయించడం లేదని కేంద్రంపై దక్షిణాది రాష్ట్రాలు గుర్రుగా ఉన్నాయి. ఈ క్రమంలో డీలిమిటేషన్ ప్రయత్నాలతో మరింత ఆగ్రహంతో రగిలిపోతున్నాయి.డీలిమిటేషన్‌పై త్వరలో అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని డిసైడైంది తెలంగాణ ప్రభుత్వం. ఇందులో భాగంగా అన్ని పార్టీలు హాజరుకావాలంటూ బహిరంగ లేఖ రాశారు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క. డీలిమిటేషన్‌తో రాష్ట్రానికి జరిగే అన్యాయంపై అన్ని పార్టీలతో చర్చించి.. సమావేశం వేదికగా ఓ తీర్మానం చేసి కేంద్రానికి పంపించాలని భావిస్తోంది రేవంత్ సర్కార్.డీలిమిటేషన్‌తో తక్కువ జనాభా కలిగిన దక్షిణాది రాష్ట్రాలు నష్టపోతాయని.. తెలంగాణతో పాటు తమిళనాడు, కర్నాటక రాష్ట్రాలు వ్యతిరేకిస్తున్నాయి. ఒకవేళ కొనసాగించాలనుకుంటే 1971 జనాభా ప్రాతిపదికన తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ఈ క్రమంలో పునర్విభజన ప్రక్రియలో దక్షిణాది రాష్ట్రాలు నష్టపోవన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలపై కర్ణాటక సీఎం సిద్దరామయ్య మండిపడ్డారు. గందరగోళం సృష్టించే ప్రయత్నాలు మానుకోవాలని సూచించారు. రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ముందుకెళ్తే పోరుబాట తప్పదని హెచ్చరించారు.డీలిమిటేషన్‌పై అందరి కంటే ముందుగా ఆందోళన వ్యక్తం చేశారు తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్. దక్షిణాది రాష్ట్రాలను ఏకం చేసే పనిలో పడ్డారు. సీఎంలతోపాటు పార్టీ అధినేతలకు మార్చి 22న సమావేశం అవుదాం రమ్మంటూ ఆహ్వానం పంపారు. ఏపీ సీఎం చంద్రబాబు, టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాస్, వైసీపీ చీఫ్ జగన్‌కు స్టాలిన్ లేఖ రాశారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ అధ్యక్షులు కేసీఆర్, ఒడిశా మాజీ సీఎంలను భేటీకి ఆహ్వానించారు. ఉత్తరాదిలో బీజేపీ వ్యతిరేక పార్టీలకు లేఖలు రాశారు స్టాలిన్. డీలిమిటేషన్ తీరుకి వ్యతిరేకంగా జేఏసీ ఏర్పాటు చేద్దామని లేఖలో పేర్కొన్నారు.దక్షిణాది రాష్ట్రాల ముఖ్యమంత్రులు డీలిమిటేషన్‌పై ఆందోళన వ్యక్తం చేస్తుంటే.. ఏపీ సీఎం చంద్రబాబు అందుకు భిన్నంగా స్పందించారు. పునర్విభజన ప్రక్రియ పూర్తయితే దాదాపు 75మంది మహిళలు అసెంబ్లీకి వస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. మరోవైపు పునర్విభజన ప్రక్రియ ప్రణాళికాబద్ధంగా కొనసాగుతుందని భరోసా ఇస్తున్నారు కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్. ఎవరికి ఎలాంటి అభ్యంతరాలున్నా లేవనెత్తే స్వేచ్ఛ ఉంటుందన్నారు. సంబంధిత అంశాలపై అధికారులు చర్చలు జరుపుతారని, నిర్ణయం న్యాయంగా ఉంటుందన్నారు. శాసనసభ అయినా లోక్‌సభ అయినా ప్రతి రాష్ట్రంలోనూ నియోజకవర్గాల పునర్విభజన తర్వాత సహజంగా సీట్ల సంఖ్య పెరుగుతుందని రాజ్‌నాథ్ సింగ్ అన్నారు.డీలిమిటేషన్‌తో నష్టపోతామని దక్షిణాది రాష్ట్రాలు.. అలాంటి ఆందోళన అక్కర్లేదని కేంద్రం వాదిస్తోంది. అయితే సౌత్ స్టేట్స్ అనుమానాలను మోదీ ప్రభుత్వం నివృత్తి చేస్తూ ఎలా ముందుకెళ్తుందన్నది ఆసక్తికరంగా మారింది.

## తెలంగాణ చరిత్ర క్షమించని ఘోరమైన పాపం మూటగట్టుకున్నావు

మొదటి పేజి తరువాయి

కళ్లు నెత్తికెక్కాయని ఆగ్రహం వ్యక్తంచేశారు. అసమర్ధుడి పాలనలో ఆర్థిక రంగం అల్లకల్లోలమైందని విమర్శించారు. ప్రభుత్వం నడపడమంటే పైసలు పంచడం కాదని, రాష్ట్ర సంపద పెంచడమని చెప్పారు. లేనిది ఆదాయం కాదని, నీ మెదడులో విషయం అంటూ ఎక్స్ వేదికగా ధ్వజమెత్తారు. 'బాహుబలి లాంటి రాష్ట్రాన్ని బలిచేసి.. నంగనాచి మాటలా?. ఢిల్లీకి పంపడానికి మూటలు ఉంటాయి కానీ హామీల అమలుకు, గారంటీల అమలుకు, ఉద్యోగులకు జీతాలకు, రిటైర్ అయినవారికి పెన్షన్లకు పైసలు లేవా?!. అసమర్థుడి పాలనలో.. ఆర్థిక రంగం అల్లకల్లోలం. సర్కారు నడపలేని సన్నాసికి ఎందుకంత అహంకారం?. ప్రభుత్వం నడపడమంటే పైసలు పంచడం కాదు.. రాష్ట్ర సంపద పెంచడం. లేనిది ఆదాయం కాదు. నీ మెదడలో విషయం. స్టేచర్ లేకున్నా, పేమెంట్ కోటాలో పదవి దక్కడంతో కళ్లు నెత్తికెక్కాయి. పదేళ్లు కష్టపడి చక్కదిద్దిన ఆర్థికరంగాన్ని చిందరవందర చేశావు. తెలంగాణ చరిత్ర క్షమించని ఘోరమైన పాపం మూటగట్టుకున్నావు. ఒకటో నెల ఉద్యోగులకు జీతాలిస్తానని మభ్యపెట్టి ఆశా, అంగన్ వాడీలకు ఒక్కో నెల జీతాలు ఆపుతున్నా అని నిస్సిగ్గుగా ప్రకటిస్తావా? ప్రజలకు గ్యారెంటీలే కాదు.. చివరికి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేనని చేతులెత్తేస్తున్న తీరు చేతకానితనానికి నిదర్శనం. ఉద్యోగులు సహకరించడం లేదనడం వారిని దారుణంగా అవమానించడమే, వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమే. పరిపాలన రాక పెంట కుప్ప చేసి.. ఉద్యోగాలు పనిచేస్తలేరని నిందలేస్తే సహించం." అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

# అమరావతి రైతులకు అండగా నిలిచా.. కేసులు పెట్టినా వెనకడుగు వేయలేదు



అమరావతి : అమరావతి రైతులను గత వైసీపీ ప్రభుత్వం ఎన్నో విధాలుగా హింసిం చిందని టీటీడీ ఛైర్మన్, టీవీ5 ఛానల్ అధినేత బీఆర్ నాయుడు అన్నారు. వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల ప్రకటన చేసిన తర్వాత అమరావతి రైతులకు మద్దతుగా ఉండాలని నిర్ణయించుకున్నానని తెలిపారు. రైతు బిడ్డగా అమరావతి రైతులకు అండగా నిలిచానని... కేసువెనకడుగు వేయలేదని చెప్పారు. బీఆర్ నాయుడుకి వెలగపూడిలోలు పెట్టినా రాజధాని రైతు ఐకాస ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. చంద్రబాబు సూచన మేరకు అమరావతి రైతులతో తాను సమావేశమయ్యానని బీఆర్ నాయుడు తెలిపారు. విజయవాడ, రాజమండ్రిలో అమరావతి రైతులు, మహిళల పాదయాత్రలో పాల్గొన్నానని చెప్పారు. అమరావతిలాంటి ఉద్యమాన్ని తాను ఇప్పటి వరకు చూడలేదని అన్నారు. రాజధాని రైతులు, మహిళల కన్నీరులో వైసీపీ కొట్టుకుపోయిందని చెప్పారు. అమరావతి ఉద్యమం విజయవంతం అయినందున ఈ నెల 15న శ్రీనివాసుడి కల్యాణం నిర్వహిస్తున్నామని... ఆ కార్యక్రమంలో అమరావతి రైతులందరూ పాల్గొన్నారని కోరారు.

## చంద్రయాన్-4కి మార్గం సుగమం..! విజయవంతంగా స్పాడెక్స్ శాటిలైట్స్‌ని అన్‌డాక్ చేసిన ఇస్రో..!

మొదటి పేజి తరువాయి



ఇది ప్రతి భారతీయుడికి సంతోషకరమైన విషయమన్నారు. స్పాడెక్స్ ఉపగ్రహాలు అద్భుతంగా డీ డాకింగ్ జరిగాయన్నారు. ఇది భారత్ స్పేస్‌స్టేషన్, చంద్రయాన్-4, గగన్‌యాన్ సహా భవిష్యత్‌లో ప్రతిష్టాత్మకమైన మిషన్‌లకు ఎంతో సహాయపడుతుందన్నారు. ఈ మిషన్లు ముందుకు సాగేందుకు మార్గం సుగమం చేస్తుం దన్నారు. ఇదిలా ఉండగా.. జనవరి 16న భాతర్ తొలిసారిగా స్పాడెక్స్ మిషన్‌ను విజయ వంతంగా నిర్వ హించింది. తొలిసారిగా స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ చేపట్టింది. ఇందులో ఇస్రో ఉప గ్రహా లను విజయ వంతంగా డాక్ చేసింది. డాకింగ్ టెక్నాలజీ కలిగి ఉన్న నాలుగో దేశంగా భారత్ నిలిచింది. అమెరికా, రష్యా, చైనా తర్వాత ఈ ఘనత సాధించిన దేశంగా భారత్ ఘనత సాధించింది. ఇస్రో త్వరలోనే భారీ ప్రయోగాలను చేపట్టబోతున్నది. ఈ ప్రయోగాల కోసం తప్పినసరిగా డాకింగ్ టెక్నాలజీ అవ సరం. ఈ క్రమం లోనే ఇస్రో గతేడాది డిసెంబర్ 30న రెండు ఉపగ్రహాలను పీఎస్ఎల్వీ-సీ 60 రాకెట్ సహా యం తో ఇస్రో నింగిలోకి పంపింది. ఈ ఏడాది జనవరిలో స్పాడెక్స్ ఉపగ్రహాలు చేజర్, టార్గెట్ రెండు ఒక్క దాని కొకటి దగ్గరగా తీసుకువచ్చి.. ఆ తర్వాత డాకింగ్ ప్రక్రియను ఇస్రో పూర్తి విజయవంతంగా పూర్తి చేసింది.

# తెలంగాణలో నిర్వహించే సమ్మిట్‌కు బరాక్ ఒబామా

మొదటి పేజి తరువాయి



తగ్గించామని ఆయన తెలిపారు. రాష్ట్రానికి రూ. 2.2 లక్షల కోట్ల పెట్టుబడులను తీసుకు వచ్చామని అన్నారు. పన్ను వసూళ్లలో తెలంగాణ ముందంజలో ఉందని రేవంత్ రెడ్డి అన్నారు.

నేనెవరో తెలియకుండానే ముఖ్యమంత్రిగా చేశారా?

గాంధీ కుటుంబంతో తనకు మంచి అనుబంధం ఉందని ఆయన చెప్పారు వారితో ఫొటోలు దిగి చూపించుకోవాల్సిన అవసరం తనకు లేదని ముఖ్యమంత్రి తెలిపారు. నేను ఎవరో తెలియకుండా తనను పీసీసీ అధ్యక్షుడిగా, ముఖ్యమంత్రిగా చేశారా? అని ప్రశ్నించారు. తాను ఎవరి ట్రాప్‌లో పడనని పేర్కొన్నారు.

తమిళనాడు కంటే ముందే మన వద్ద సమావేశం

లోక్ సభ నియోజకవర్గాల పునర్ వ్యవస్థీకరణ అనేది దక్షిణాదికి సీట్ల విషయంలో నష్టం చేసేదని అన్నారు. ఈ అంశంపై అఖిల పక్ష సమావేశానికి మల్లు భట్టివిక్రమార్క, జానారెడ్డి నేతృత్వంలో కమిటీని వేసినట్లు చెప్పారు. తమిళనాడులో సమావేశం కంటే ముందే మన రాష్ట్రంలో అఖిల పక్ష సమావేశం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశానికి తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు కిషన్ రెడ్డిని ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అందరి అభిప్రాయ సేకరణ తర్వాతే డీఎంకే సమావేశంపై తమ వైఖరి చెబుతామని అన్నారు.

తెలంగాణకు రావాల్సిన వాటిని కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదు

రాష్ట్రానికి సంబంధించిన అంశాలు సాధించుకు రావాలని తాను కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని కోరుతున్నానని తెలిపారు.

రాష్ట్రానికి రావాల్సిన వాటి గురించి కిషన్ రెడ్డి పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర మంత్రులు ఇచ్చిన హామీల గురించి అడుగుతున్నామని చెప్పారు. రీజినల్ రింగ్ రోడ్డు, మెట్రో విస్తరణ, కేంద్ర ప్రాజెక్టులు ఇవ్వాలని అడుగుతున్నట్లు ముఖ్యమంత్రి తెలిపారు.

మెట్రో హైదరాబాద్‌కు గేమ్ ఛేంజర్

మెట్రోకు కేంద్ర మంత్రివర్గం అనుమతిస్తే పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. మెట్రో విస్తరణ హైదరాబాద్ కు గేమ్ ఛేంజర్ అని రేవంత్ రెడ్డి తెలిపారు.

గతంలో తమిళనాడులో మెట్రో ప్రకటనలో నిర్మలా సీతారామన్ కీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు.

మామునూరు ఎయిర్ పోర్టుకు 253 ఎకరాల భూసేకరణ పూర్తి చేశామని తెలిపారు. మెట్రో, మూసీ ప్రాజెక్టులకు కేంద్ర ప్రభుత్వం అనుమతిస్తే సరిపోతుందని ఆయన అన్నారు.

ఈ ప్రాజెక్టుల కోసం రుణాలు ఇచ్చేందుకు బ్యాంకులు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో టిక్కెట్లు రాని వారికి అధికారంలోకి వచ్చాక న్యాయం చేస్తామని హామీ ఇచ్చామని, అందుకే పార్టీ అనుబంధ విభాగాల్లో పని చేసిన వారికి కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గుర్తు చేశారు. అద్దంకి దయాకర్, విజయశాంతి, శంకర్ నాయక్‌కు ఎమ్మెల్సీలు ఇచ్చామని వెల్లడించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పదేళ్ల కాలంలో ఒక్క కొత్త పాలసీని కూడా తీసుకురాలేదని ఆరోపించారు.

# నార్పల లో అప్పుల భారంతో యువకుడు ఆత్మహత్య




నార్పల / మార్చి 13( జనం రిపోర్టర్) అప్పులు చేసిన పాపానికి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన నార్పల లో జరిగింది. పూర్తీ వివరాలలోకి వెళితే రొట్టెల రమేష్ (39 సంవత్సరాలు) నార్పల లోని శక్తి నగర్ (వరుగు మెడ స్వామి వీధి)లో నివాసం వుండేవాడు. మృతుడు వృత్తి రీత్యా టీవీ మెకానిక్ గా పని చేసుకుంటూ జీవనం సాగిస్తూ ఉండేవాడు. నిత్యం అనంతపురం కి వెళ్లి టీవీ మెకానిక్ షాప్ లో పని చేసుకొని వచ్చిన డబ్బులతో తమ కుటుంబ పోషణ చూసుకుంటూ ఉండేవాడు. పెరిగిన ధరలకనుగుణంగా తమ కుటుంబ విధానం మార్చుకోవాలని, అలాగే షాప్ ని బాగా అభివృద్ధి చేయాలానే సంకల్పంతో శక్తికి మించిన అప్పులు చేసాడు. ఆ అప్పుల భారం తట్టుకోలేక నిన్నటి రోజున (బుధవారం) రాత్రి 11.30 గంటల ప్రాంతంలో ఇంట్లో ఉన్న ఫ్యాన్ కి ఉరి వేసుకోవడం జరిగింది. మృతునికి భార్య లక్ష్మి (30), కుమారుడు ఈశ్వర్ (12) ఉన్నారు. ఐదు సంవత్సరముల క్రిందట కూతురు డెంగ్యూ జ్వరముతో మరణించడం గమనార్హం. అంతలోనే ఈ విషాదం చోటు చేసుకోవడం



మృతుని భార్య రోదనలు అందరి హృదయాలను కలచివేసేలా ఉండటం, ఈ విషాదకర ఘటన చూసి చుట్టు ప్రక్కలవారు ఇప్పుడు ఆ కుటుంబానికి దిక్కెవరని అంటుండటం గమనార్హం. పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మరణించిన మృతున్ని పోస్ట్ మార్టరం నిమిత్తం జిల్లా ప్రభుత్వ వైద్యశాలకు తరలించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తామని పోలీసులు తెలిపారు.

# స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర






బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : బాపట్ల పురపాలక సంఘ కార్యాలయంలోని కౌన్సిల్ హాల్ నందు ఈరోజు మధ్యాహ్నం మెప్మా స్వయం సహాయక సంఘాల రిసోర్స్ పర్సన్స్ లు మరియు సచివాలయ పర్యావరణ కార్యదర్శులతో మునిసిపల్ కమిషనర్ జి.రఘునాథరెడ్డి సమావేశం నిర్వహించారు. స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణఆంధ్ర కార్యక్రమంలో భాగంగా చేపట్టవలసిన కార్యక్రమాల గురించి వారితో చర్చించారు. ప్రతి ఇంటి యజమాని తడి చెత్త పొడి చెత్త మరియు హానికర వ్యర్థాలుగా వేరు చేసిన తరువాత మాత్రమే ఇచ్చే పద్ధతిని అవలంబించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. పబ్లిక్ మార్కెట్ ను పరిశుభ్రంగా ఎప్పుడు ఉంచవలసినదిగా తెలియజేశారు. వార్డుల నందు గ్యాంగ్ వర్క్ లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసి అంతర్గత డ్రైనేజీల నందు పూడిక తీత పనులు చేపట్టాలని అన్నారు. పట్టణంలోని పార్కులను శుభ్రంగా ఉంచేలా చూడాలన్నారు.మొక్కలు పెంచే విధంగా చర్యలు ప్రారంభించాలని సూచించారు. 100% డోర్ టు డోర్ కలెక్షన్ చేసి చెత్త రహిత బాపట్లగా తీర్చిదిద్దుకునే విధంగా అవగాహన కల్పించాలన్నారు. ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు సకాలంలో పరిష్కరించాలన్నారు. స్వయం సహాయక గ్రూపు సభ్యులకు సమావేశాలు ఏర్పాటు చేసి ఈ స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమము పై మెప్మా రిసోర్స్ పర్సన్లు మరియు సచివాలయ పర్యావరణ కార్యదర్శుల సమిష్టి సమన్వయంతో ప్రజలను చైతన్యవంతులను చేయాలని ఆయన అన్నారు.లి ఈ సమావేశము నందు మెప్మా సి.యం.యం నర్రా సుబ్రహ్మణ్యం, శానిటరీ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసరావు, పాల్గొన్నారు.

# 10 వ తరగతి పరీక్షలకు అన్నీ ఏర్పాట్లు పూర్తయ్యాయి - బాపట్ల జిల్లా విద్య శాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం

### జిల్లాలో 103 కేంద్రాలలో 16,799 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకానున్నారు



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : ఈ నెల 17 నుండి ప్రారంభం కానున్న పదవ తరగతి పరీక్షలకు జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి ఆదేశాలతో అవసరమైన అన్నీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు బాపట్ల జిల్లా విద్యా శాఖ అధికారి శ్రీరామ్ పురుషోత్తం తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బాపట్ల జిల్లా లో మొత్తం 16,799 (8482 విద్యార్థులు, విద్యార్థినిలు 8317) విద్యార్థులు,103 పరీక్ష కేంద్రలలో పరీక్షలకు హాజరుకానున్నట్లు తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం లో విద్యార్థులకు కావలసిన త్రాగు నీరు, విధ్యుత్, టాయిలేట్, మెడికల్ సౌకర్యం మొదలగు వసతులు కల్పించినట్లు తెలిపారు ప్రతి విద్యార్థికి వారి హాటికెట్ పై ఆర్ టీ సి బస్ లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని, సకాలంలో బస్సులు త్రిప్పే విధంగా తగు సూచనలు చేశామని తెలిపారు. కలెక్టర్ అదేశానుసారం సమస్యాత్మక కేంద్రల వద్ద 144 సెక్షన్ విధించి సి సి కెమెరాలు కూడా ఏర్పాటు చేనున్నాము అన్నారు, పరీక్షా కేంద్రం నుండి 100 మీటర్ల పరిధిలో ఎలాంటి జిరాక్స్ షాప్ లు ఉండకూడదని విద్యార్థులకు మొబైల్ ఫోన్ అనుమతి లేదని గ్రహించాలని సూచించారు.అన్నీ వసతులు కల్పించి పగడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని, విద్యార్థులందరు ప్రశాంత వాతావరణం లో పరీక్షలు రాయాలని కోరారు.



## ఈనెల 15న అమరచింతకు పాలమూరు ఎంపీ డీకే అరుణ రాక

అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : పాలమూరు ఎంపీ డీకే అరుణ ఈనెల 15వ తేదీన అమరచింతకు రానున్నారని బిజెపి మండల రూరల్ అధ్యక్షురాలు మునిసిపాలిటీ మాజీ కౌన్సిలర్ మంగ లావణ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరచింత పట్టణంలోని బీసీ కాలనీలో ఎంపీ నిధులతో ఏర్పాటు చేసిన ప్రారంభిస్తారని తెలిపారు. బిజెపి నాయకులు కార్యకర్తలు ఎంపీ పర్యటనలు విజయవంతం చేయాలని ఆమె కోరారు.

# ప్రజలను జాగృతం చేసిన రాయప్రోలు



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : తన అద్భుతమైన దేశభక్తి కవిత్వంతో ప్రజలను జాగ్రతం చేశారు మహాకవి రాయప్రోలు సుబ్బారావు . 'ఏ దేశమేగినా, ఎందు కాలిడినా, పొగడరా నీ తల్లి భూమి భారతిని' అంటూ నినదించారు. తెలుగు జాతి అన్నా ,తెలుగు భాష, తెలుగు సంస్కృతి అన్నా ఆయనకు వల్ల మాలిన అభిమానం.'తెలుగు తల్లి' అనే భావనకు ఆయనే ప్రాణం పోశారు. ఆ విధంగా బాపట్ల ను 'తెలుగు తల్లి పుట్టినిల్ల'గా తీర్చిదిద్దారు. తన ప్రబోధ కవిత్వంతో రాయప్రోలు ఆంధ్రులలొ ఐక్యత తెచ్చారు.ఆంధ్ర కవిత్వం పై అధునాతన ముద్ర వేసిన వారిలో రాయప్రోలు అగ్రగణ్యులు. ఆమలిన శృంగార భావనకు ఆయన శ్రీకారం చుట్టారు. నవ్వ్య కవిత్వ ప్రవక్తగా, అభినవ నన్నయగా ఖ్యాతి గడించారు.రాయప్రోలు సుబ్బారావు 133 వ జయంతి సందర్భంగా గురువారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో పురపాలక ఉన్నత పాఠశాలలో గల ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో పోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, హ్ చ్ ఎం రాజశ్రీ ఉపాధ్యాయులు బుజ్జి,, శ్రీదేవి,పూర్ణశంకర రావు, శ్రీనివాస్, సత్యనారాయణ,సుబ్బారావు, విద్యార్థినులు పాల్గొన్నారు.

# రాష్ట్రం యూనిట్గా ఎస్సీ వర్గీకరణ రిజర్వేషన్లను అమలు చేయాలి










పెదకాకాని దుగ్గిరాల ( జనం రిపోర్టర్ ) : మాదిగ మాదిగ ఉపకులాలతో పాటు ల్లోని అన్ని ఉప కులాల సర్వతోముఖాభివృద్ధిని కాంక్షించి....సామాజిక న్యాయాన్ని అందించాలనే దృఢ సంకల్పంతో ...సుప్రీం కోర్టు చారిత్రక సంచలన తీర్పు నేపథ్యంలో ... రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధతకై కృషి చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు కుం కమిషనర్ రాజీవ్ రంజన్ మిశ్రా లకు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ...నాడు...భారతదేశ చరిత్ర లోనే మొట్ట మొదట రిజర్వేషన్ల వర్గీకరణ కు రూపకల్పన చేసి ఆదర్శంగా నిలిచిన చంద్రబాబు ...నేడు వారే ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రిగా ఉండటం ముదావహంగా భావిస్తూ... అమలు సాధ్యం కాని లోపభూయిష్టమైన సమస్యలు (సాంకేతిక న్యాయ) ఉత్పన్నమయ్యే జిల్లా యూనిట్ గా రిజర్వేషన్ల వర్గీకరణ చేయాలనే ఆలోచనను పునః పరిశీలన చేసి / విరమించుకుని ...ఎలాంటి సమస్యా ఉత్పన్నం కాని... నాడు "రాష్ట్రం యూనిట్ గా రిజర్వేషన్ల వర్గీకరణ"ను అమలు చేసిన విధానాన్ని నేడు కూడా అవలంబించి ఆంధ్ర ప్రదేశ్ లో...రాష్ట్రం యూనిట్ గా రిజర్వేషన్ల వర్గీకరణ కు చట్ట బద్దత కల్పించాలని విజ్ఞప్తి.ఎమ్మార్పీఎస్ సుప్రెమో ...వ్యవస్థాపక అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ 3 దశాబ్దాల పైబడిన ఎమ్మార్పీఎస్ రాజీలేని అవిశ్రాంత పోరాటం మాదిగ అమరవీరుల త్యాగ ఫలితంగా ...సుప్రీం కోర్టు చారిత్రక - సంచలన తీర్పు నేపథ్యంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ల్లోని లక్షలాది మాదిగ మాదిగ ఉపకులాల తోపాటు మిగిలిన ఉపకులాలకు అంబేద్కర్ రాజ్యాంగ స్ఫూర్తి భారత ప్రజాస్వామ్య పిపాస )ను ప్రతిబింబించే సామాజిక న్యాయాన్ని అందించాలనే సదుద్దేశంతో రిజర్వేషన్ల వర్గీకరణ చట్ట బద్దతకై కృషి చేస్తున్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్ర బాబు ఏక సభ్య కమిషన్ ఛైర్మన్ రాజీవ్ రంజన్ మిశ్రా కు మాదిగజాతి తరపున ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక జాతీయ అధ్యక్షుడు ఉసురుపాటి బ్రహ్మయ్య మాదిగ కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ రోజు ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడుతూ...భారత దేశ చరిత్రలో వర్గీకరణ ను తీసుకొచ్చి 1999 నుండి 2004 వరకు సదరు వర్గీకరణను అమలు చేసి మాదిగ మాదిగ ఉప కులాలతో పాటు ల్లోని మిగిలిన ఉప కులాలకు సామాజిక న్యాయం అందించి విద్య, ఉద్యోగ ఆర్థిక రంగాల్లో వేలాది అవకాశాలు కల్పించిన ఘనత వహించిన చరిత్రకెక్కిన చంద్రబాబు దేశంలోనే మిగిలిన రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. అందుకు రాష్ట్రంలోని మాదిగ మాదిగ ఉపకులాలతో పాటు ల్లోని మిగిలిన ఉప కులాలు చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేస్తాయని అన్నారు. నాడు ముఖ్యమంత్రిగా చంద్రబాబు వర్గీకరణ అమలు చేసి మాదిగ , మాదిగ ఉపకులాలతో పాటు %బాజ% ల్లోని మిగిలిన ఉప కులాలకు సామాజిక న్యాయం అందించి వారి సర్వతోముఖాభివృద్ధికి దోహదం చేసిన చంద్రబాబు ...నేడు సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు నేపథ్యంలో మరలా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ముదావహమని %బాజ% రిజర్వేషన్ల వర్గీకరణను అమలు చేస్తారనే ఆశావహ దృక్పథంతో మాదిగ , మాదిగ ఉపకులాలతో పాటు %బాజ% ల్లోని ఉపకులాలు ఎంతో ఆశతో ఎదురు చూస్తున్నారన్నారు. ఈ క్రమంలో గౌ. రాజీవ్ రంజన్ మిశ్రా ఏక సభ్య కమిషన్ నివర్పాటు చేయడం తదుపరి సదరు కమిషన్ నిర్ధిష్ట కాల పరిమితిలో రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో పర్యటించి వర్గీకరణకు అనుకూలంగా నివేదిక సమర్పించినందుకు సదరు నివేదికను స్వాగతిస్తూ ముఖ్యమంత్రి రాజీవ రంజన్ మిశ్రా లకు ఎమ్మార్పీఎస్ తరపున ధన్యవాదాలు తెలియజేస్తుందన్నారు.రాష్ట్రం యూనిట్ గానే వర్గీకరణ అమలు చేయాలిజిల్లా యూనిట్ గా వర్గీకరణ అనే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని దేశంలో మిగిలిన రాష్ట్రాలలో వలె రాష్ట్రం యూనిట్ గానే వర్గీకరణ అమలు చేయాలని బ్రహ్మయ్య మాదిగ విజ్ఞప్తి చేశారు. జిల్లా యూనిట్ గా వర్గీకరణ వలన మాదిగ మాదిగ ఉపకులాలతో పాటు మిగిలిన ఉప కులాలకు తీవ్రమైన అన్యాయం జరుగుతుందని వర్గీకరణ చేసి కూడా ఉపయోగం ఉండదని తద్వారా ప్రభుత్వానికి %డ% ముఖ్యమంత్రి చంద్రబాబుకు అపకీర్తి కలుగుతుందన్నారు. అసలు జిల్లా యూనిట్ గా వర్గీకరణ అనేది అమలు సాధ్యం కాని ఒక లోపభూయిష్ట విధానమని దాని వల్ల భవిష్యత్ లో తీవ్రమైన సాంకేతిక న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నమయ్యే ప్రమాదం ఉందన్నారు. దేశంలో ఎక్కడా ఏ రిజర్వేషన్లు కూడా జిల్లా యూనిట్ గా అమలు అయిన దాఖలాలు లేవన్నారు. సుప్రీం కోర్టు తీర్పుకు మూలాధారమైన జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ నివేదిక తదుపరి దాని సమర్ధించిన జస్టిస్ ఉషా మెహ్రా కమిషన్ నివేదికలు ఎక్కడా కూడా జిల్లా యూనిట్ గా వర్గీకరణ అనే అంశాన్ని ప్రస్తావించలేదన్నారు. నాడు జస్టిస్ రామచంద్ర రాజు కమిషన్ నివేదిక ఆధారంగానే రాష్ట్రం యూనిట్ గానే ఆంధ్ర ప్రదేశ్ లో చంద్రబాబు వర్గీకరణను అమలు చేసిన ద్రుగ్విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నామన్నారు. అంతే కాకుండా అసలు సుప్రీం కోర్టు చారిత్రక తీర్పుకు మూలాధారం కూడా సదరు కమిషన్ నివేదికేనన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా అమలు అయ్యే మెడికల్ %డ% ఇంజనీరింగ్ లాంటి విద్యా రంగంలో ప్రవేశాలు మరియు గ్రూప్స్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ లాంటి ఉద్యోగ నియమకాలు మరియు ముఖ్యమైన ఆర్థిక రంగానికి చెందిన శాక్షన్స్ చేపట్టడం జిల్లా యూనిట్ గా వర్గీకరణ విధానంలో కష్ట సాధ్యం అవుతుందని తద్వారా వర్గీకరణ ముఖ్య ఉద్దేశం కుంటుపడే ప్రమాదం ఉందన్నారు. అంతే కాకుండా నాడు ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో తీసుకు రాబడిన ఆర్టికల్ 37 కు కూడా తీవ్ర విఘాతం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు కావున ముఖ్యమంత్రి చంద్ర బాబు మరియు కూటమి ప్రభుత్వం భవిష్యత్ లో సమస్యాత్మకమయ్యే జిల్లా యూనిట్ గా వర్గీకరణ అనే ఆలోచనకు స్వస్తి పలికి ...ఎలాంటి సమస్యలకు అవకాశం లేని అన్ని ఉపకులాలకు సామాజిక న్యాయం అందించే రాష్ట్రం యూనిట్ గా వర్గీకరణ చట్టం అమలు చేయుటకు నిర్దిష్ట చర్యలు వెంటనే చేపట్టాలని విజ్ఞప్తి చేశారుమాదిగ సామాజిక వర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు చొరవ తీసుకుని ప్రభుత్వాన్ని ముఖ్యమంత్రిని రాష్ట్రం యూనిట్ గా వర్గీకరణ ఒప్పించే ప్రయత్నం చేయాలని బ్రహ్మయ్య మాదిగ అన్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కన్వీనర్ ఏటుకూరి విజయ్ కుమార్ మాదిగ మాదిగ లాయర్స్ ఫెడరేషన్ స్టేట్ కన్వీనర్ న్యాయవాది చిలువూరు నాగ రాజు మాదిగ జిల్లా అధ్యక్షుడు కిన్నెర నాగ రాజు మాదిగ, కొమరాలశ్రీనివాసరావు మాదిగ నలుకుర్తి నవీన్ మాదిగ , ఈపూరి ఆదాం మాదిగ, కట్టేపోగు బాబురావు మాదిగ, పులి దాసు మాదిగ, వలెతి భూషణం మాదిగ తదితరులు పాల్గొన్నారు. ఉద్యమ నమస్సులతో చిలువూరు నాగ రాజు మాదిగ

## నాగల్ కడుమూరులో 7 లక్షల నిధులతో సిసి రోడ్ల నిర్మాణం



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : అమరచింత మండలం నాగల్ కడమూర్ గ్రామంలో సిసిఎస్ నిధులతో సిసి రోడ్ల నిర్మాణాన్ని చేపట్టారు. దళిత కాలనీలో ఏడు లక్షల నిధులతో 160 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు చేపట్టారు. చాలా కాలంగా దళిత కాలనీలో సీసీ రోడ్డు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొన్నామని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చొరవతో సిసి రోడ్ల నిర్మాణం చేయడం పట్ల కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు.

## అమరచింత నుండి భద్రాద్రి రాముడికి కోటి తలంబ్రాలు



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి ( జనం రిపోర్టర్ ) : శ్రీరాముల కల్యాణానికి కోటి తలంబ్రాల పంపిణీ కార్యక్రమాన్ని అమరచింత మున్సిపాలిటీ కేంద్రంలోని రామ్ నగర్ లో మహిళలు శ్రీకారం చుట్టారు.కోటి తలంబ్రాలు దీక్షవడ్లు ఓలుపు రాముని పిలుపు శ్రీరామ నామ జప నామంతో ఆ భద్రాద్రి రామయ్యా అనుగ్రహంతో మనం తయారుచేసే ఈ కోటి తలంబ్రాలు ఆ రాములోరి పై మనకున్న భక్తికి నిదర్శనాలుఅమరచింత పట్టణంలోని మహిళలు శ్రీ రాముని తలంబ్రాలు వడ్లు ఓలుపు రాముని పిలుపు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ బియ్యం శ్రీరాముని కళ్యాణం లో వినియోగిస్తారు. మేర్వ సుమశ్రీ, సుధ , లావణ్య,కంకరి మణెమ్మ పాల్గొన్నారు.

# కాంటూరు తో సంబంధం లేకుండా ఒకే దశ లో నిర్వాసితులకు పరిహారమివ్వాలి



ఎటపాక ( జనం రిపోర్టర్ ) : అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం:- కాంటూర్ తో సంబంధం లేకుండా పోలవరం నిర్వాసితులందరికీ ఒకే దశలో పరిహారం చెల్లించాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. పోలవరం నిర్వాసిత గ్రామాల్లో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావు పర్యటన ఎటపాక మండలం వీరాయిగూడెం, మురుమూరు గ్రామాల్లో జరిగింది. ఈ సందర్భంగా వి శ్రీనివాసరావుకి పూలమాలలు వేసి గ్రామస్తుల స్వాగతం పలికారు. అనంతరం ముంపు గ్రామాల్లో ప్రజలు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వీరయిగూడెం మహిళ కొరసా లక్ష్మీ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం గోదావరి వరదలకు మొదటగా మా గ్రామం ముంపు కు గురవుతుందని , 40 అడుగుల వరదకే గ్రామం జలదిగ్బంధంలో చిక్కుకుంటుందని అయినా మా గ్రామాన్ని ముంపు లెక్కలోకి తీసుకోలేదని తెలిపారు. వరదల సమయంలో నెలరోజుల పాటు ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆమె వాపోయారు. మురుమూరు గ్రామస్తులు తమ గ్రామాన్ని 41.15 కాంటూరు లో చేర్చి పరిహారం అందించేలా కృషి చేయాలని కోరుతూ వినతి పత్రం అందించారు. అనంతరం వి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాత లెక్కల ప్రకారం నిర్వాసిత గ్రామాల జాబితా తయారు చేసిందని, కానీ వాస్తవాలు లెక్కల్లో అంతకు రెట్టింపు గ్రామాల్లో వరద ముప్పు ప్రభావం ఉంటుందని ఆయన అన్నారు. సిపిఎం నిర్వాసితుల తరపున పోరాటం ప్రారంభించాక మరో 30 గ్రామాలను 41.15 కాంటూరు జాబితాలో చేరుస్తూ ప్రభుత్వం ప్రకటన చేసిందని తెలిపారు. 2022 గోదావరి వరద ముంపు ను ప్రామాణికంగా తీసుకొని పోలవరం ముంపు గ్రామాల ను జాబితాను తయారు చేయాలని ప్రభుత్వాన్ని సిపిఎం పలుమార్లు డిమాండ్ చేసింది అని తెలిపారు. కాంటూరు లెక్కలతో సంబంధం లేకుండా నిర్వాసితులందరికీ ఒకేసారి పరిహారం చెల్లించి పునరావాసం కల్పించాలని డిమాండ్ చేశారు. పెరిగిన జీవన ప్రమాణాలకు అనుగుణంగా నష్టపరిహారాన్ని పెంచి ఇవ్వాల్సి ఉండగా 10 సంవత్సరాల క్రితం ప్రకటించిన పరిహారాన్ని నేటికి ఇస్తున్నారని అన్నారు. పోలవరం డ్యాం నిర్మాణానికి సంబంధించిన వ్యయాన్ని మాత్రం ఎప్పటికప్పుడు పెంచుకుంటూ కాంట్రాక్టర్లకు ఎటువంటి నష్టం కలగకుండా చూసుకుంటున్నారని ఎద్దేవా చేశారు. కాంట్రాక్టర్లకు పెంచినప్పుడు నిర్వాసితులకు నష్ట పరిహారాన్ని ఎందుకు పెంచరని ప్రశ్నించారు. కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం కోసమే ప్రభుత్వం పని చేస్తుందా అని అన్నారు. డ్యామ్ నిర్మాణాన్ని పూర్తి చేయడం కాదు పోలవరం నిర్వాసితులకు నష్టపరిహారం ఇప్పించాలని సిపిఎం పార్టీ చేసిన పోరాటం కారణంగా ఎప్పుడు ప్రతి రాజకీయ పార్టీ నిర్వాసితుల గురించి మాట్లాడేలా చేస్తున్నామని అన్నారు. ఇప్పుడు అందరికీ ఒకే దశలో పరిహారం చెల్లించి పునరావాస కల్పించాలని ఆ తర్వాతే డ్యాం నిర్మాణాన్ని చేపట్టాలని మరో దశ పోరాటానికి నిర్వాసితుల సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ పోరాటానికి సిపిఎం నాయకత్వం వహిస్తుందని తెలిపారు. ఈ పర్యటనలో సిపిఎం ఏ ఎస్ ఆర్ రంపచోడవరం జిల్లా కార్యదర్శి బొప్పెన కిరణ్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మర్లపాటి నాగేశ్వరరావు, జిల్లా కమిటీ సభ్యులు ఐ వి, మండల కార్యదర్శి కాకా అర్జున్ దొర, మండల కమిటీ సభ్యులు పులుసు బాలకృష్ణ, ఇరపా అజయ్, జి హుస్సేన్, ఇరప సత్యం తదితరులు పాల్గొన్నారు

# .బాపట్ల జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపిన జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నాముఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి**

**రణగొణ ధ్వనులను సృష్టిస్తూ ద్విచక్ర వాహనాలను నడిపితే ఉపేక్షించబొము**


**అవాంఛనీయ ఘటనలను ప్రేరేపిస్తే కఠిన చర్యలు తీసుకుంటాము బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి**




బాపట్ల జిల్లా ( జనం రిపోర్టర్ ) : ఇతరులకు ఇబ్బంది కలుగకుండా ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ జిల్లా ప్రజలకు సూచించారు. రేపు జరగబోయే హెూలీ పండుగను పురస్కరించుకొని గురువారం జిల్లా ప్రజలకు హెూలీ పండుగ శుభాకాంక్షలు జిల్లా ఎస్పీ తెలిపారు.హెూలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పటిష్ట పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని ఎస్పీ తెలిపారు. ఎక్కడ ఏటువంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా నిఘా కోసం డ్రోన్ లను వినియోగిస్తున్నామన్నారు. ప్రధాన కూడళ్లు, ముఖ్యమైన ప్రదేశాలలో, దేవాలయాల వద్ద మసీదుల వద్ద పోలీస్ పికెట్ లను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రణగొణ ధ్వనులు సృష్టిస్తూ ఇతరులకు ఇబ్బంది కలిగించే విధంగా వ్యవహరించే వాహన చోదకులను ఉపేక్షించబోమని హెచ్చరించారు. అవాంఛనీయ ఘటనలను ప్రేరేపించే విధంగా వ్యవహరించిన, ఇతరులను రెచ్చగొట్టే విధంగా, మనోభావాలు దెబ్బతినే విధంగా వ్యాఖ్యలు చేసిన చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. సోషల్ మీడియా పై నిఘా ఉంచామని తెలిపారు. అసంబద్ధ వదంతులను వ్యాపింప చేస్తే వారిని గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామన్నారు. హెూలీ సందర్భంగా రంగులను చల్లుకునే సమయంలో ఇతరులకు బాటసారులకు, వాహన దారులకు ఇబ్బందులు కలగకుండా వారిపై రంగులు పడకుండా వ్యవహరించాలన్నారు. ప్రతి ఒక్కరూ మత సామరస్యాన్ని పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో హెూలీ పండుగ జరుపుకోవాలని జిల్లా ప్రజలకు ఎస్పీ సూచించారు. ఏదైనా అవాంఛనీయ ఘటన చోటు చేసుకున్న, అత్యవసరంగా పోలీస్ సహాయం కావలసి ఉన్న వెంటనే టోల్ ఫ్రీ నెంబర్లు డయల్ 100/112 లకు (లేదా) స్థానిక పోలీసులకు కాల్ చేసి సమాచారం అందించాలన్నారు. సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా వుంటాయని తెలిపారు.

## యధా రాజా....తథా ప్రజా

# ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు తాగునీరు కరువేనా...?



శింగనమల మండల ( జనం రిపోర్టర్ ) : వ్యాప్తంగా వున్న ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కనీసం తాగడానికి తాగునీరు కూడా కరువుగా వుంది.ఈ సమస్య అధికారులకు తెలిసినా తెలాయనట్లు వ్యవహిరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి .తాజాగా మండలంలోని ఆనందరావుపేట గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మధ్యాహ్న భోజన సమయంలో కనీసం విద్యార్థులకు త్రాగునీరు లేని దుస్థితి ఏర్పడిందని గత రెండు రోజుల నుండి సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నా మండల అధికారులు ఆ పాఠశాలను తనీఖీ చేసిన పాపానా పోలేదని ఆ పాఠశాల విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## సామాన్య ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయ ణాన్ని రచించారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు.



బాపట్ల జిల్లా:- ( జనం రిపోర్టర్ ) : సామాన్య ప్రజలను ఆకట్టుకునే విధంగా మొల్ల రామాయ ణాన్ని రచించారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్ లో కవియిత్రి ఆతుకూరి మొల్లమాంభ జయంతిని పురస్కరించుకొని ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి జిల్లా కలెక్టర్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మొల్లమాంభ కడప జిల్లా బద్వేలు గ్రామంలో జన్మించారని ఆయన అన్నారు. మొల్ల అంటే జాస్మిన్ అని అర్థమని ఇది దేవునికి ఇష్టమైన పువ్వని ఆయన అన్నారు. కవిత్రి ఆతుకూరి మొల్లమాంబ రచించిన మొల్ల రామాయణం ఎంతో సరళంగా ఉంటుందని ఆయన అన్నారు. మొల్ల రామాయణం లో చాలా సరళమైన తెలుగు పదాలను ఉపయోగించి సంస్కృత పదాలను తక్కువగా వినియోగించా రన్నారు. మల్ల కవిత్వం నాలుకపై తేనెలా ఉంటుందని తేనె నాలుకకు తగిలిన వెంటనే అనుభూతి చెందినట్లుగానే ఉంటుందని ఆయన అన్నారు. మొల్ల శ్రీనాథ మరియు విజయనగర సామ్రాజ్యం లోని కవులకు సమకాలి కురాలుగా నిలి చారన్నారు. స్వేచ్ఛ సమానత్వం లేని రోజుల్లో బాగా చదువుకొని మల్ల రామాయణాన్ని రచించారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి.జి గంగాధర్ గౌడ్, జిల్లా వెనుకబడిన వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి శివలీల, జిల్లా పౌర సంబంధాల అధికారి మోహన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## రహదారి మధ్యలో విద్యుత్ తీగలు,



నార్పల మండలం ( జనం రిపోర్టర్ ) : దుగుమర్రి గ్రామంలో ఎస్సీ కాలనీలో చేతికందేఏత్తులో రహదారి మధ్యలో విద్యుత్తు తీగలు. ఈ దారిలోనే స్కూల్ పిల్లల బస్సులు వెళు న్నాయి. తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఈ విషయంపై ఆ గ్రామానికి చెందిన లైన్మెన్ ని అడిగితే ఏఈని అడగండి అని ఉచిత సలహాలు ఇస్తూ నిర్లక్ష్యంగా మాట్లాడుతున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా విద్యుత్ తీగలు ఎత్తులో కట్టి ప్రమాదాలు జరగకుండా చూడాలని ఎస్సీ కాలనీ వాసులు కోరుతున్నారు.

## శింగనమల చెరువుకు హంద్రీనీవా ద్వారా 1 నికరజలాలు కేటాయించాలి డి.చిన్నప్పయాదవ్ సీపీఐ జిల్లాకార్యవర్గసభ్యులు

సింగనమల ( జనం రిపోర్టర్ ) : సిపిఐ కార్యాలయంలో సింగనమల సిపిఐ నూతన గ్రామ కమిటీ



సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి చిన్నప్పయాదవ్ మాట్లాడుతూ,శింగనమల రంగరాయుల చెరువు వర్షము నీటిపై అధారపడి ఉంది జిల్లాలో అతిపెద్ద చెరువు శింగనమలరంగరాయుల చెరువుకువరద నీరునీటికేటాయింపులు ఉన్నాయని చెబుతున్నారు,కానిగతములో వరదనీరు వృథాగా పోయింది కాని శింగనమల చెరువుకు నీరుమాత్రము వదలలేదుఈ చెరువులో నీరు వుంటే చుట్టు ప్రక్కల 20గ్రామాలలో బోరుభావులలో ఊటజలాలు పుష్కలంగా ఉండి త్రాగునీరు,సాగునీరుకు ఎటువంటి డోకా ఉండదు,శింగనమల చెరువు క్రింద వరిపంట పండితే సూధుర ప్రాంతాలనుండి కూలీలు వచ్చి కోతలు కోసి వడ్లు మిషన్ ఆడించుకోని బియ్యము వారిగ్రామాలకు తీసుకోనిపోయేవారు,ఇ ఆయుకట్టుక్రింద దాదాపుగా 90శాతము కౌలురైతులే కావున వారికి రైతులకు అందించే సంక్షేమఫలాలుఅన్నికౌలు రైతులకు అందించాలి,రంగరాయులచెరువుకు ఒక టీయంసి నీటికేటాయింపులు కేటాయిస్తే సలకంచెరువు చెరువుకు కుంటలకు నీరు




తరలించే అవకాశము ఉంటుంది.మరియురైతాంగము తర్వాత చేనేతరంగము రెండవది కావునచేనేతకార్మికులపరిస్థితులు రోజంతా పట్టువస్త్రాలు నేసినా కూలి గిట్టుబాటుకావడములేదు,కావున చేనేతకార్మికుల కునేతన్న నేస్తము సంవత్సారానికి36,000రూ"ప్రతి చేనేతకార్మికునికిఅందించాలి,చేనేతకార్మికులకు పెన్సన్ వయసు 45సంవత్సరానికీ సడలించాలి ముడిసరుకులు సబ్సీడీ తో చేనేతకార్మికులకు అందించాలని సీపీఐ ద్వారా డిమాండ్ చేస్తున్నాము.నూతనకమిటిబీ కార్యదర్శి చితంబరప్ప,సహాయకార్యదర్శి దస్తగిరి తోమ్మిది మంది కమిటీ సభ్యులను ఎన్నుకోవడమైనది.ఈ కార్యక్రమములో మధుయాదవ్,చేనేతమధు,మధురెడ్డి,రవి,షేక్షావలి,భాషా,కళ్యాణ్,తధితరులు పాల్గోనడమైనది.

## సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో హోలీ వేడుకలు

హసన్ పర్తి మండలం ( జనం రిపోర్టర్ ) : వరంగల్ నగర పరిధిలోని 66వ డివిజన్ లోని




సుజాత విద్యా నికేతన్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ మిత్ర యూనిట్ ఆధ్వర్యంలో కాలుష్య రహిత హోలీ ఉత్సవాన్ని నిర్వహించడం జరిగినది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆకుతోట శాంతారామ్ కర్ణ మాట్లాడుతూ సప్తవరణాల శోభితమైన వసంతోత్సవ కేలి హోలీ ఈ హోలీ పండుగ ఆనందాన్ని ఉత్సాహాన్ని రేకెత్తిస్తుందని ప్రకృతి రంగులలో మిళితమైన వసంత రుతువును ఆహ్వానిస్తూ మనస్సు నిండుగా కనుల పండుగగా ఆనందోత్సాహాలతో జరుపుకునే కనుల విందైన పండుగ హోలీ వయసుతో నిమిత్తం లేకుండా




అందరూ రంగులు పూలుముకుంటూ కేరింతలతో ఆనందాలతో ఉత్సాహంగా జరుపుకుంటారు కానీ నేడు ఇటువంటి సప్తవర్ణ శోభితమైన వసంతోత్సవ కేలిని అత్యంత విషపూరితమైన రసాయనాలతో కూడిన రంగులు వాడుతూ ప్రమాదాలను కొని తెచ్చుకుంటున్నాం రసాయనాలతో కూడిన రంగులు పులుముకోవడం వలన చర్మవ్యాధులు అలర్జీ ఆస్తమా కంటిచూపు కోల్పోవడం వెంట్రుకల రంగు మారిపోవడం వంటివి జరుగుతున్నాయి కనుక సహజంగా లభించే పసుపు కుంకుమ బుక్క గులాలు మరియు చెట్ల పూలతో తయారుచేసిన రంగులను వాడాలని వీటి ద్వారా ఎటువంటి హాని లేకపోగా శరీరానికి మరింత కాంతి సౌందర్యం లభిస్తాయని విద్యార్థిని విద్యార్థులందరూ ఈ హోలీ పండుగను విషపూరితపు చేయకుండా కాలుష్య రహిత హోలీని జరుపుకోవాలని తెలియజేసినారు ఈ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులను ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొని రంగుల రంగుల పండుగను జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ గూడూరు లక్ష్మీనారాయణ, ఉపాధ్యాయులు జూపాక నాగరాజు, ఏ వెంకటే,ఈ ప్రవీణ్,పి వెంకటేశ్వర్లు, వై అరుణ, జి సంధ్య,సిహెచ్ సంధ్య, సిహెచ్ సుచిత్ర,ఎల్ సరిత, పి మౌనిక, జి దేవిక, సబిహా బేగం, ప్రవళిక, దేవిక, భవాని, సుధారాణి, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 14 వ తేదీ గ్రామ దేవత భూరు గ లమ్మా నెల సంబరాలు

రేపల్లె ( జనం రిపోర్టర్ ) : పట్టణంలో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ శ్రీ బూరుగులమ్మ అమ్మవారికి నెల సంబరం సందర్భంగా పాల్గుణ పౌర్ణమి సందర్భంగా అనగా 14-3-2025 న చఏకదంతంఅమ్మవారికి విశేషంగా సారె మహోత్సవం జరగనుంది అనిఆలయ ప్రధాన అర్చకులు తెలియజేశారు ఉదయం 6 గంటలకు పంచామృత ఫల రసాలతో అభిషేకము ,9:30 గంటలకు ఓల్డ్ టౌన్ అంకమ్మ చెట్టు వద్ద నుండి అమ్మవారికి ఊరేగింపుతో ,మేళ తాళాలతో ,కాళీమాత వేషాలతో ఊరేగింపుగా రేపల్లె మొత్తం మహిళలతో అమ్మవారికి రకరకాల స్వీట్స్, పండ్లు, పసుపు కుంకాలు, జాకెట్ ముక్కలతో వడిగంటి బియ్యం సారె మహోత్సవం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో ఊరేగింపులో భక్తులంతా పాల్గొని అమ్మవారిని దర్శించి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరుచున్నాను. అని తెలియజేశారు

## యువత మత్తు పదార్థాలు వద్దు చదివే ముద్దు







హసన్ పర్తి మండలం( జనం రిపోర్టర్ ) :ఈ రోజు జాగృతి పోలీస్ కళా బృందం,వరంగల్ నగర పోలీస్ కమీషనర్ సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మధ్యాహ్నం11:15 గంటల నుండి 12:45 గంటల వరకు హసన్ పర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎస్సార్ యూనివర్సిటీ కాలేజ్ లో యువత గంజాయి, డ్రగ్స్, గుట్కా, ఆన్ లైన్, మోసాలు, బారిన పడవద్దని,చదువు యొక్క ప్రాముఖ్యత,గుడ్ టచ్, బ్యాడ్ టచ్, గురించి తెలియజెప్పు,రోడ్డు ప్రమాదాలు,డయల్100,షీ టీమ్స్,ఈవ్ టీజింగ్, హ్యూమన్ ట్రాఫికింగ్, తల్లితండ్రులు చెప్పిన విధంగా నడుచుకోవాలని,మరియు సైబర్ క్రైమ్స్, గురించి వివరంగ తెలియపరుస్తు, సైబర్ హెల్ప్ లైన్ నంబర్ 1930 గురించి తెలుపుతు పలు అంశాలపై పాటలు పాడినారు, ఈ కార్యక్రమంలో హసన్ పర్తి ఎస్సై రవి,కాలేజ్ డిన్ సుధాకర్, అసిస్టెంట్ ప్రొఫెసర్ రాజశేఖర్,గిరి,కాలేజ్ అధ్యాపక బృందం,పోలీస్ కానిస్టేబుల్ ఆఫీసర్ రాజశేఖర్,బ్లూ కోట్ఆఫీసర్స్,కళాబృందం ఇంచార్జి డబ్ల్యూ ఏఎస్ఐ నాగమణి,సభ్యులు,హెచ్ సిఎస్ విలియం, వెంకటేశ్వర్లు, రత్నయ్య పిసి పూల్ సింగ్, హెచ్ జి ఎస్ శ్రీనివాస్,విక్రమ్ రాజు,చిరంజీవి,మరియు కాలేజ్ స్టూడెంట్స్ మరియు ఇతరులు, మొత్తం 300 మంది పాల్గొన్నారు.

## గుండువారి గూడెంలో శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ, ధ్వజ స్తంభ ప్రతిష్ట కార్యక్రమం.

భక్తులందరూ తరలి రండి :ఆలయ కమిటీ.



మార్చి( జనం రిపోర్టర్ ) :అల్లూరి సీతారామరాజు జిల్లా,ఎటపాక మండలం పిచ్చుకలపాడు పంచాయతీ పరిధిలోని గుండువారి గూడెం గ్రామములో ఈ నెల 14 శుక్రవారం ఉదయం 10 గంటలకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం మరియు ధ్వజస్తంభ ప్రతిష్టా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా జరగడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని ఆలయ కమిటీ వారు తెలిపారు.అనంతరం కార్యక్రమానికి విచ్చేసే భక్తులకు అన్న సంతర్పణ కార్యక్రమాన్ని కూడా ఏర్పాటు చేశారు.భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ,అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ వారు విజ్ఞప్తి చేశారు.విగ్రహ దాతలు వనవాసి ధర్మరక్షా సమితి రాజమండ్రి శాఖ వారు మరియు సమరసత సేవా ఫౌండేషన్ చింతూరు డివిజన్ వారు సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.గుండువారి గూడెం గ్రామంలో గిరిజన మహిళ పూణెం రావులమ్మ నాలుగు సంవత్సరాలు కష్టపడి పని చేసి ఈ దేవాలయం నిర్మాణానికి కృషి చేశారు.రావులమ్మకు గ్రామస్తులతో పాటు పలువురు అభినందనలు తెలియజేశారు.

## ప్రచురణార్థం

## అసెంబ్లీ మీడియా కమిటీని వెంటనే ఏర్పాటు చేయండి

-అర్హులైన మీడియా ప్రతినిధులకు ఎంట్రీ పాస్ ఇవ్వాలి

-అసెంబ్లీ కార్యదర్శికి టీడబ్ల్యూజేఎఫ్ లేఖ



కుత్బుల్లాపూర్ ( జనం రిపోర్టర్ ) :తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో కొత్త మీడియా కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య కోరారు. ఈ మేరకు ఆయన గురువారం అసెంబ్లీ కార్యదర్శికి లేఖ రాశారు. రాష్ట్రంలో ప్రభుత్వం మారినా అసెంబ్లీలో మీడియా కమిటీ మారలేదని, కొత్త కమిటీ వేయకపోవడం, పాత కమిటీ పని చేయకపోవడం వల్ల అసెంబ్లీ సమావేశాల సందర్భంగా చాలా మంది మీడియా ప్రతినిధులకు ఎంట్రీ పాస్ లు లభించడం లేదని పేర్కొన్నారు. గత ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన మీడియా కమిటీ చేసిన సిఫారసు మేరకే పాత జాబితా ప్రకారం అసెంబ్లీ ఎంట్రీ పాస్ లు ఇస్తూ ఇతర మీడియాల ప్రతినిధులకు ఇవ్వడం లేదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా చాలా కమిటీలు మారలేదని,గత ప్రభుత్వంలో వేసిన పాత కమిటీలే నేటికీ కొనసాగుతున్నాయని తెలిపారు. అసెంబ్లీ మీడియా కమిటీతో పాటు రాష్ట్ర, జిల్లాస్థాయి మీడియా అక్రెడిటేషన్ కమిటీలు కూడా మారలేదని అన్నారు. జీవోల సమీక్ష పేరుతో కొత్త కమిటీలు వేయకుండా, కొత్త అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల వార్తలను కవరేజి చేయడానికి అర్హులైన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులకు అసెంబ్లీ పాస్‌లు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.గత సంవత్సరం నుండి అసెంబ్లీలో మీడియా కమిటీ లేదని, పాత కమిటీ ఉంది కానీ అది అమలులో లేదని, ఈ ప్రభుత్వంలో ఏ కమిటీ లేదని, దీనివల్ల జర్నలిస్టులు అసెంబ్లీ పాస్‌లు పొందడంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ప్రాథమిక సమస్యలను పరిష్కరించడంలో అధికారులు అలసత్వం వహిస్తున్నారని, దీని వల్ల జర్నలిస్టులు ఇబ్బందులు పడడమే కాకుండా ప్రభుత్వానికి చెడ్డ పేరు వస్తుందని అన్నారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత అసెంబ్లీ సమావేశాలు రెండు సార్లు జరిగాయని, ప్రస్తుతం మూడోసారి బడ్జెట్ సమావేశాలు జరుగుతున్నాయని,ఇప్పటికైనా వెంటనే అసెంబ్లీ మీడియా కమిటీ ఏర్పాటు చేయాలని, లేదా అర్హత ఉన్న అన్ని మీడియా సంస్థల ప్రతినిధులకు అసెంబ్లీ ఎంట్రీ పాస్ లు మంజూరు చేయాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు.

## అభివృద్ధి, నిధుల గురించి సీఎం కలిసిన రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్...



రామగుండం:( జనం రిపోర్టర్ ) :రామగుండం:మార్చ్ 13.రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ గురువారం సీఎం రేవంత్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. హైదరాబాదులో జరుగుతున్న సిఎల్పీ సమావేశాల సందర్భంగా, సీఎంను కలిసి పుష్పగుచ్చం అందించారు. రామగుండం నియోజకవర్గ అభివృద్ధి విషయంలో అవసరమైన నిధుల గురించి సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీ స్థితిగతులు, నియోజకవర్గ అభివృద్ధికి చేపట్టాల్సిన ప్రణాళికల గురించి సీఎం దృష్టికి తీసుకు వెళ్లినట్లు పేర్కొన్నారు. ఇందుకు సీఎం సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన వెంట మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

## ఆవుడా చైర్మన్ టి సి వరుణ్ నేతృత్వంలో పిఠాపురానికి వెళ్లిన జనసైనికులు




సింగనమల( జనం రిపోర్టర్ ) :జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు ఆహుడా చైర్మన్ టిసి, వరుణ్ ,నేతృత్వంలో సింగనమల నియోజకవర్గం ఇన్చార్జి ,,సాకే మురళీ కృష్ణ, గారి ఆధ్వర్యంలో ,చలో పిఠాపురం కార్యక్రమానికి నియోజవర్గం నుంచి ఒక బస్సు నాలుగు వెహికల్స్లో అనంతపురంలోని గుత్తి రోడ్డు లోని మార్కెట్ యార్డు వద్దనుండి పిఠాపురం బయలుదేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కోఆర్డినేటర్లు చొప్ప చంద్రశేఖర్ బొమ్మల పురుషోత్తం రెడ్డి మరియు మండల కన్వీనర్ లు ఎర్రి స్వామి కుల్లాయప్ప ఆదినారాయణ చిన్న శ్రీరాములు మధు వినోదం నారాయణస్వామి లోకేష్ శివ కుల్లాయప్ప నరేష్ సతీష్ ప్రవీణ్ నరేంద్ర సోము రాము తదితర నాయకులు నియోజకవర్గ వ్యాప్తంగా కార్యకర్తలు బయలుదేరి వెళ్లారు.

## కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించండి...



- ముఖ్యమంత్రికి మడకశిర, శింగనమల ఎమ్మెల్యేలు వినతి

మంత్రి నిమ్మలకు ఉమ్మడి వినతి అందించిన ఎమ్మెల్యేలు

సచివాలయం,వెలగపూడి :( జనం రిపోర్టర్ ) :శింగనమల నియోజకవర్గం అలంకరాయునిపేట గ్రామంలో, కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు కి మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు శ్రీ ఎం.ఎస్.రాజు మరియు శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ సచివాలయంలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందించారు. అలంకరాయుని పేట గ్రామస్తులు వర్షాకాలంలో కూతలేరు వంక పొంగిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాలకు వెళ్లాలంటే వంక పొంగిన సమయంలో తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని తెలిపారు. దీనిపై ముఖ్యమంత్రివర్యులు సానుకూలంగా స్పందించి, తక్షణమే ఈ వంకపై బ్రిడ్జి నిర్మాణానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ముఖ్యమంత్రివర్యులను కలిసిన అనంతరం...రాష్ట్ర నీటిపారుదలశాఖ మంత్రివర్యులు శ్రీ నిమ్మల రామానాయుడు కి మడకశిర శాసనసభ్యులు, శింగనమల శాసనసభ్యురాలు బండారు శ్రావణిశ్రీ సచివాలయంలోని తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మించాలని కోరుతూ ఉమ్మడిగా వినతిపత్రం అందించారు. వర్షాకాలంలో వంక పొంగినప్పుడు విద్యార్థులు పాఠశాలలకు వెళ్లేందుకు అదేవిధంగా రైతులు, రైతు కూలీలు పనులకు వెళ్లేందుకు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారని మంత్రికి వివరించారు. ఏళ్ల తరబడి అలంకరాయునిపేట గ్రామస్తులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యకు పరిష్కారం చూపించాలని మంత్రిని కోరారు. దీనిపై మంత్రి సానుకూలంగా స్పందించి, అలంకరాయునిపేట గ్రామంలో కూతలేరు వంకపై బ్రిడ్జి నిర్మాణానికి సత్వర చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.(మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు వారి కార్యాలయం నుండి జారీ.....)

# గ్రామ సభలో ప్రజాభిప్రాయ సేకరణ..






పొన్నూరు ( జనం రిపోర్టర్ ) :గుంటూరు జిల్లా పొన్నూరు మున్సిపాలిటీలో చింతలపూడి, వడ్డిముక్కల గ్రామాలు విలీనం చేసేందుకు గురువారం గ్రామసభ ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం జరిగింది.ఎంపీడీవో చంద్రశేఖర రావు, ప్రత్యేక అధికారి మల్లికార్జునరావు, గ్రామాధికారులు పాల్గొని రెండు గ్రామాలలో ప్రజాభిప్రాయాన్ని సేకరించారు.మున్సిపాలిటీ లో విలీనమైతే మౌలిక వసతులు, అభివృద్ధి వివిధ అంశాలను వివరించారు.ప్రజలు విలీనానికి వ్యతిరేకంగా అభిప్రాయాలు తెలిపారు. ప్రజాభిప్రాయాన్ని జిల్లా ఉన్నతాధికారులకు నివేదిక అందిస్తామని ఎంపీడీవో చంద్రశేఖర రావు మీడియాకు తెలిపారు.

# హరి, చంద్ర ఖబర్దార్ ఎమ్మెల్యే

## రాజ్ ఠాగూర్ పైన మాట్లాడే నైతిక హక్కు మీకు లేదు....

### అభివృద్ధి చూసి ఓర్వలేక పోతున్నారు..

### .బీఆర్ఎస్ నేతలపై మండిపడిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ...




రామగుండం( జనం రిపోర్టర్ ) :రామగుండం:మార్చ్ 13.గోదావరిఖని ఎలాంటి మచ్చలేని నాయకుడు రామగుండం నియోజకవర్గ శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ అని కాంగ్రెస్ పార్టీ నాయకులు బొంతల రాజేష్, తిప్పారపు శ్రీనివాస్ అన్నారు.ఈ మేరకు గోదావరిఖని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ... అభివృద్ధి కోసం నియోజకవర్గానికి వందల కోట్ల నిధులు తెప్పిస్తుంటే బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక పోతున్నారని అన్నారు.గతంలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ను ప్రజలు పక్కకు పెట్టి, ఇప్పుడున్న ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ కు ప్రజలు అధికారం ఇచ్చారని అన్నారు. ఇదే క్రమంలో ప్రతిపక్షంలో ఉండి మంచి మంచి సూచనలు ఇవ్వాలి, కాని బురద జల్లే ప్రయత్నం చేయడం సరైన విధానం కాదన్నారు.ఇప్పటికే ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ ఈ ప్రాంతంలో సబ్ రిజిస్టర్ ఆఫీస్, ఇంటిగ్రేటెడ్ హాల్, డివిజన్ కు ఒక కోటి నిధులను తెప్పించారని అన్నారు. అలాగే సింగరేణి యాజమాన్యాన్ని ఒప్పించి 15 కోట్లతో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి పూనుకున్నారని గుర్తు చేశారు. ప్రజలకు అవసరమైన పనులు చేస్తుంటే బీఆర్ఎస్ నాయకులు నోటికి వచ్చినట్టు మాట్లాడడం వారి విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు.ఓవైపు మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ మరోవైపు బీఆర్ఎస్ నాయకుడు కౌశిక హరి ప్రజలను గందరగోళానికి గురి చేస్తున్నారని అన్నారు. అభివృద్ధిని చేస్తున్న ఎమ్మెల్యే కు రాక్షసులు లాగా అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.గతంలో బొందల గడ్డగా మారిన ఈ నియోజకవర్గాన్ని అభివృద్ధి దిశగా అడుగులు వేసేందుకు ఎమ్మెల్యే ప్రయత్నం చేస్తున్నాడని అన్నారు. రాజకీయ లబ్ధి కోసం ఇష్టానుసారంగా మాట్లాడితే ఊరుకునేది లేదన్నారు. సామాన్య, మధ్యతరగతి ప్రజలకు అవసరమైన ఇసుక, బూడిద, మట్టిని బీఆర్ఎస్ నాయకులు రాజకీయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఎరువుల కర్మాగారంలో కోట్లాది రూపాయల ఉద్యోగాల కుంభకోణం చేసిన ఘనత బీఆర్ఎస్ పార్టీకే దక్కిందన్నారు.చాలామంది ప్రాణాలు కోల్పోయిన పరిస్థితులు కూడా ఉన్నాయన్నారు. ప్రజలు బుద్ధి చెప్పినప్పటికీ బీఆర్ఎస్ నాయకులకు బుద్ధి మారడం లేదని పేర్కొన్నారు.

# శ్రీ ఏ బి ఆర్ డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్

రేపల్లె ,(జనం రిపోర్టర్) : శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్ ప్రధానం చేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ టి సీ రవి చంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా విషయక అంశాలపై కమీషనర్ అఫ్ కాలేజియేట్ ఎడ్యుకేషన్ వారి మార్గ దర్శకాలకు అనుగుణంగా కళాశాలలో అకడమిక్ ఆడిట్ నిర్వహించినట్లు చెప్పారు. అకడమిక్ అధికారులుగా చీరాల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కెమిస్ట్రీ అధ్యాపకులు రాజ శేఖర్ రెడ్డి, బాపట్ల ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులు షేక్ అబ్దుల్ కలాం వ్యవహరించారు. కళాశాలలో తరగతి గదులు, సెమినార్ హాలు, ప్రయోగ శాలలు, కంప్యూటర్ ల్యాబ్ లు క్షుణ్ణంగా పరిశీలించారు. అధ్యాపకుల, అధ్యాపకేతర సిబ్బంది యొక్క పని తీరును క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరం శ్రీ ఏ బి ఆర్ డిగ్రీ కళాశాలకు ఏ గ్రేడ్ ను ప్రధానం చేసారు. కార్యక్రమంలో అధ్యాపకులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఈనెల 17 నుండి 10వ తరగతి పరీక్షల ప్రారంభం ..ఎంఈఓ.



పొన్నూరు (జనం రిపోర్టర్) :రాష్ట్ర విద్యాశాఖ ఉత్తర్వుల మేరకు ఈనెల 17 నుండి ఏప్రిల్ 1 వరకు పదవ తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పొన్నూరు మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి గురువారం మీడియాకు తెలిపారు. 1500 మంది విద్యార్థులు మండలంలో పదవ తరగతి పరీక్షలు రాయనున్నారని పేర్కొన్నారు. పదో తరగతి పరీక్ష లు రాసేందుకు మండల పరిధిలో ఏడు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల వద్ద అన్ని మౌలిక వసతులు ఇప్పటికే ఏర్పాటు చేసినట్లు ఎంఈఓ శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# అంతర్గాం మండల కేంద్రంలో గ్రామపంచాయతీలను ఆకస్మిక తనిఖీ చేసిన, జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య.....








రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 13. పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలో పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్యం, త్రాగునీటి సమస్యపై ఆకస్మిక తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా అంతర్గాం మండల ప్రజా పరిషత్ అధికారి బైరి వేణు మాధవ్ మాట్లాడుతూ... అంతర్గాం మండల కేంద్రంలో ని బ్రాహ్మణపల్లి, ఆకనపల్లి,ఎగ్లాస్పూర్ గ్రామాలలో వేసవికాలం దృష్టిలో ఉంచుకొని ప్రజలకు తాగునీటి ఇబ్బంది కలవకుండా, అలాగే ప్రజలు అనారోగ్యాల బారిన పడకుండా పారిశుద్ధంపై పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీర బుచ్చయ్య మండల కేంద్రంలో పలు గ్రామాలను సందర్శించటం జరిగింది. అనంతరం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ అధికారులకు, గ్రామపంచాయతీ అధికారులకు గ్రామాలలో ని ప్రజలకు ఎలాంటి సమస్యలు లేకుండా ప్రతిరోజు నిత్యం గ్రామాలలో పర్యటించి, వాడవాడల తిరుగుతూ వేసవికాలం దుష్ట ప్రజలకు త్రాగునీరు, పారిశుద్ధం విషయంలో ఎలాంటి సమస్య రాకుండా చూసుకోవాలని పెద్దపల్లి జిల్లా పంచాయతీ అధికారి వీరబుచ్చాయ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గం మండల ప్రజా పరిషత్ అధికారి బైరి వేణుమాధవ్, ఏపీ ఓ రమేష్, మండల ప్రజా పరిషత్ సిబ్బంది, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లకార్డులతో నిరసన తెలుపుతున్న నాయకులు.




గుంటూరు(జనం రిపోర్టర్)ఫీజు రీయింబర్స్‌మెంటు, వసతి దీవెన సకాలంలో చెల్లించని జగన్, ఇప్పుడు నిరసనకు పిలుపునివ్వడాన్ని ఖండిస్తూ గుంటూరు జిల్లా తెలుగుయువత, విద్యార్థి విభాగాల ఆధ్వర్యంలో గుంటూరులోని అంబేద్కర్ సర్కిల్ లో జగన్ బకాయిలు ఎగ్గొటిన విధాన్ని ప్లకార్డులు రూపంలో ప్రదర్శిస్తూ నిరసన తెలియజేస్తున్న గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ మరియు మన్నవ వంశీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పరీక్షా పాడ్స్ పంపిణి చేసిన యుగేందర్



హసన్ పర్తి మండలం(జనం రిపోర్టర్) :హసన్‌పర్తి నగరంలో గల సుజాత విద్యానికేతన్ హైస్కూల్,సెయింట్ మెరీస్ హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు మేకల వంశవేదిక అధ్యక్షుడు యుగేందర్ నేతృత్వంలో పరీక్షా పాడ్స్ పంపిణి చేసారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నగర కార్పోరేటర్



గురుమూర్తి శివకుమార్ హాజరైన మాట్లాడుతూ.సమాజిక సేవాకార్యక్రమాలు,విద్యార్థులకి ఉత్సాహాన్ని పెంపొందించే కార్యక్రమాలాన్ని చేస్తున్న మేకలవంశవేదిక బృందాన్ని వారుఅభినందిస్తు మందలో ఒకడిగా కాదు వందలో ఒకడిగా జీవించాలని స్వామివివేకానంద సూక్తిని గుర్తుచేసారు,హసన్‌పర్తి లో విద్యార్థులు అన్ని రంగాల్లో నైపుణ్యం గల వారని కొనియాడారు.10వ తరగతి విద్యార్థులు మంచి గ్రేడ్ సాదించిపాఠశాలకు,తల్లిదండ్రులకి పేరుప్రక్యాతలు తేవాలని,ప్రతీ విద్యార్థి జీవన విధానంలో క్రమశిక్షణ పాటిస్తే ఉన్నతశిఖరాలకిఎదుగుతారని అంటు 10 విద్యార్థులకి ఆల్ ద బెస్ట్ అని దీవెనలను అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి పిట్టల కుమారస్వామి,భాజపా హసన్‌పర్తి మండల అధ్యక్షుడు మారం తిరుపతి,భాజపా నాయకులు పెద్దమ్మ శ్రీనివాస్,ఎన్.ఎస్ ఫౌండేషన్ సభ్యులు పుల్ల నరేష్,మేకలవంశవేదిక ప్రధాన కార్యదర్శిహరిశంకర్,కోశాదికారి శోభన్,కార్యదర్శి సిద్దార్థ,గౌరవ సలహాదారులు కన్నయ్య,కమాలాకర్,రాజేందర్ తదితరలు పాల్గొన్నారు.

# కార్మిక ఉద్యమ నేత కామ్రేడ్ యు. రాములు లేని లోటు తీర్చలేనిది....

కామ్రేడ్ యు.రాములు పోరాట స్ఫూర్తితో బలమైన కార్మిక పోరాటాలు నిర్మిద్దాం....

వర్ధంతి సభలో జూపాక శ్రీనివాస్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి.సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా....







రామగుండం:(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 13.గురువారం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా ఆధ్వర్యంలో కార్మిక ఉద్యమ నేత అమరుడు కామ్రేడ్ యు.రాములు 21వ. వర్ధంతి సభ పార్టీ జిల్లా నాయకులు గుమ్మడి వెంకన్న అధ్యక్షతన ఎన్టీపీసీ ఆఫీసులో నిర్వహించడం జరిగింది.




ఈ సందర్భంగా సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా కరీంనగర్ ఉమ్మడి జిల్లా కార్యదర్శి జూపాక శ్రీనివాస్ హాజరై మాట్లాడుతూ.. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో సంఘటిత సంఘటిత రంగ కార్మిక వర్గం కోసం తన ఊపిరి ఉన్నంతకాలం పోరాడిన గొప్ప విప్లవకారుడు, కార్మికోద్యమ నేత కామ్రేడ్ యు.రాములన్న ఈనాడు మన మధ్య లేకపోవడం కార్మిక ఉద్యమానికి విప్లవోద్యమానికి తీరని లోటు, సింగరేణి కార్మికుల హక్కుల కోసం ఎన్ టి పి సి అసంఘటితరంగా కార్మిక వర్గ శ్రేయస్సు కోసం అహర్నిశలు పోరాడి, అనేక హక్కులు సాధించాడు. నేడు సింగరేణి సంస్థ ఎన్టిపిసి యాజమాన్యం కార్మిక వర్గాన్ని కట్టు బానిసలుగా చూస్తూ, పోరాడి సాధించుకున్న హక్కుల పై దాడిని తీవ్రతరం చేస్తున్నది. కార్పొరేట్ అనుకూల విధానాలను ప్రభుత్వం అనుసరిస్తున్నది. ఏ ప్రభుత్వం వచ్చినా కార్పోరేట్ శక్తుల చేతిలో బందీలుగా మారుతున్న పరిస్థితి ఉంది. కామ్రేడ్ యు.రాములు పోరాట స్ఫూర్తితో ఈ ప్రాంతంలో బలమైన కార్మిక పోరాటాలు నిర్మించాలి, కామ్రేడ్ యు. రాములు కలలు కన్న కార్మిక హక్కులకై , రాజీలేని పోరాటాలు కొనసాగించాలి. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో కార్మికుల నిర్మించుకున్న కామ్రేడ్ యు. రాములన్న స్మారక స్తూపాన్ని తిరిగి నిర్మించుకునేందుకు విప్లవ శ్రేణులంతా ముందుకు రావాలని, విప్లవ స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు తెలిపేందుకు స్థూపాన్ని తిరిగి నిర్మించుకుందామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా నాయకులు గూడూరి వైకుంఠం, గొల్లపల్లి చంద్రయ్య ,మార్త రాములు, పెండ్యాల రమేష్, కోడిపుంజుల లక్ష్మి, ఇనుగాల రాజేశ్వర్, తూళ్ళ శంకర్, కలవల రాయమల్లు, మార్త రాద, పెండ్యాల ఓదెలు, సరూప, ఉలియవ్వ, రజిత ,తదితరులు పాల్గొన్నారు.

# యధేచ్ఛగా మట్టి త్రవ్వకాలు లారీలతో అక్రమ మట్టి రవాణా

## పట్టించుకోని అధికారులు



వీరవాసరం (జనం రిపోర్టర్) ::మండలం లోని మత్స్యపురి రెవిన్యూ పరిధి లో నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా లారీల తో ఇష్టారాజ్యం గా మట్టి తవ్వకాలు జరిపి అక్రమ రవాణా చేస్తున్నా సంబంధిత అధికారులు అటువైపు కన్నెత్తి అయిన చూడడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు. మట్టి వ్యాపారస్తులు నుండి అధికారులకు భారీగా ముడుపులు ముట్టడం వల్లే అధికారులు పట్టించుకోవడంలేదని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. మట్టి లారీలు ఇష్టారాజ్యంగా తిరగడంతో రహదారులు పాడైపోతున్నాయని గ్రామాల్లో చిన్నపిల్లలు, మహిళలు వృద్ధులు రోడ్లపైకి రావాలంటే భయాందోళనకు గురవుతున్నారని గ్రామస్తులు ఆవేదన చెందుతున్నారు. ఈ అక్రమ మట్టి తవ్వకాల పట్ల ఉన్నతాధికారులు స్పందించి నిలిపివేయాలని వారు కోరుతున్నారు. అక్రమ మట్టి త్రవ్వకాల పట్ల ఉన్నతాధికారులు ఎప్పటికప్పుడు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నప్పటికీ క్రింది స్థాయి అధికారులు మాత్రం ఉన్నతాధికారుల ఆదేశాలను ఏమాత్రం పట్టించుకోవడం లేదు. తమకు రాజకీయ నాయకుల అండదండలు ఉన్నాయని అటు మట్టి వ్యాపారులు, ఇటు అధికారులు బహిరంగంగానే చెబుతున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే అక్రమ మట్టి దందా కోట్ల రూపాయలలో జరుగుతుందంటే అతిశయోక్తి కాదు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు అధికారులు స్పందిస్తారో లేదో చూడాలి.

# సేవా కార్యక్రమంలో అనూష-దశరధ రామయ్య దంపతుల ఉదారత



పొదిలి (జనం రిపోర్టర్) :గుంటూరు జిల్లా ముట్లూరు వాస్తవ్యులు శ్రీ అల్లం దశరధ రామయ్య గారు, శ్రీమతి అనూష గారు తమ వివాహ వార్షికోత్సవాన్ని నిస్వార్థ సేవతో చిరస్మరణీయంగా మార్చుకున్నారు. వారి కుటుంబ సభ్యుల సహకారంతో, పదిమంది నిరుపేదలకు భోజనం ఏర్పాటు చేయాలన్న సంకల్పాన్ని హెూప్స్ ఫౌండేషన్ ద్వారా అమలు చేశారు.ఈ కార్యక్రమంలో, హెూప్స్ ఫౌండేషన్ మరియు దివ్యాంగ్ రక్షక్ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో భోజనాన్ని పొదిలి కాలేజీ పరిధిలోని శ్రీపతి నగర్ లో పంపిణీ చేశారు. ఈ సేవా కార్యక్రమం ఎంతో మందికి సంతోషాన్ని అందించింది.స్వీయ ఆనందాన్ని ఇతరులతో పంచుకోవాలనే మంచి ఉద్దేశంతో సేవా కార్యక్రమాన్ని నిర్వహించిన దంపతులకు అభినందనలు. ఈ మంచి కార్యక్రమం మరెందరికో స్ఫూర్తిగా నిలవాలని ఆకాంక్షిద్దాం!

# కె ఎస్ ఆర్ టి సి అతివేగాన్ని తగ్గించి ప్రమాదాలు నివారించండి



మడకశిర (జనం రిపోర్టర్) :మడకశిర మండలంలో తరచూ జరుగుతున్న కె ఎస్ ఆర్ టి సి బస్సు ప్రమాదాలు కె ఎస్ ఆర్ టి సి బస్సుల అతివేగంగా ప్రయాణం చేయడం వలన మడకశిర ప్రాంతంలో ఎక్కువ ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు జమ్మనపల్లి మూర్తి మాట్లాడుతూ బెంగళూరు నుండి వయా మడకశిర మీదుగా పావగడ వెళ్లే కె ఎస్ ఆర్ టి సి బస్సులు వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయి మూడు రోజుల క్రితం తడకపల్లి హైవేలో కె ఎస్ ఆర్ టి సి ఢీకొనడంతో శివప్ప అనే వ్యక్తికి తీవ్రగాయలై బెంగళూరులో చికిత్సలు పొందుతున్నారు అలాగే రెండు నెలల క్రితం గౌడనహల్లి గ్రామానికి చెందిన కురుబ నారాయణప్ప ఉకడం రంగాపురం దగ్గర కేఎస్ఆర్టిసి ఢీకొనడంతో బెంగళూరు నందు చికిత్స పొందుతూ మృతి చెందడం జరిగినది కె ఎస్ ఆర్ టి సి బస్సు ప్రమాదాలపై ఆంధ్ర ప్రదేశ్ రోడ్డు రవాణా శాఖ వారు కర్ణాటక రోడ్డు రవాణా శాఖ అధికారులు సమన్వయంతో చర్చించి కె ఎస్ ఆర్ టి సి బస్సు వేగాన్ని తగ్గించే విధంగా చర్యలు తీసుకోవాలని డ్రైవర్లను కూడా అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉంది ముఖ్యంగా మడకశిర మండలానికి ప్రవేశించిన సమయంలో కె ఎస్ ఆర్ టి సి బస్సు డ్రైవర్లు పట్టణము గ్రామాలు దాటే వరకు అప్రమత్తంగా నడపాల్సిన అవసరమే ఎంతైనా ఉందని పేర్కొన్నారు

# మహిళా సాధికారత తోనే దేశం అభివృద్ధి చెందుతుంది

## ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి



అమరచింత వనపర్తి జిల్లా ప్రతినిధి(జనం రిపోర్టర్) :మహిళా సాధికారతతోనే దేశం అభివృద్ధి చెందుతుందని ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు మాధవరెడ్డి గురువారం ఆయన అమరచింత మండల కేంద్రంలో మహిళా కార్మికులను ఆయన ఘనంగా సన్మానించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్మిక రంగాల అభివృద్ధిలో మహిళల పాత్ర వహిస్తున్నారని అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని వివిధ మండలాలలో ఐ ఎన్ టి యు సి బృందం పర్యటనలో భాగంగా గురువారం అమరచింత మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా బీడీ కార్మికులతో మాట్లాడి వారి స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కార్మికులకు రావలసిన పథకాలు తెప్పించేలా తన వంతుగా కృషి చేస్తానని ఆయన అన్నారు ఈ సందర్భంగా పలువురు మహిళలను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో అమరచింత మండల అధ్యక్షులు ఎస్ దాసు ,రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాసులు ,మదనాపురం మండల అధ్యక్షులు జమీల్ , మండల నాయకులు మాసన్న, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో స్త్రీలు ముందంజ

## - ఐఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాస్




ఆత్మకూర్ వనపర్తి జిల్లా ప్రతినిధి (జనం రిపోర్టర్) : మహిళలు ధైర్యంగా స్వేచ్ఛగా ఉన్నప్పుడు మహిళా సాధికారత సాధ్యమవుతుందని ఐఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి బోరింగ్ శ్రీనివాస్ సూచించారు. మహిళా దినోత్సవ 'యాక్సిలరేట్ యాక్షన్' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆత్మకూర్ లోని మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బోరింగ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సమాజంలో మహిళలు ధైర్యంగా, స్వేచ్ఛగా ఉండాలని అన్నారు. లింగ సమానత్వాన్ని, హక్కులను స్వేచ్ఛగా అనుభవించినప్పుడే మహిళా సాధికారిక సాధించినట్లని చెప్పారు. ఆపదలో ఉన్న మహిళా కార్మికులకు ఐఎన్టీయూసీ అండగా ఉంటుందని, అధైర్య పడకుండా మహిళా హక్కుల సాధన కోసం ముందుకు సాగాలని మహిళలకు కే. బోరింగ్ శ్రీనివాస్ ఈ సందర్భంగా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా అధ్యక్షులు గంగు మాధవరెడ్డి. మదనాపురం మండల అధ్యక్షులు జమీల్. అమరచింత అధ్యక్షులు దాస్. ఐ ఎన్ టి యు సి కార్మిక నాయకులు మాసన్న. శేఖర్ తదితర బీడీ కార్మికులు పాల్గొన్నారు..

# కేఎస్ఆర్టిసి బస్సు ప్రయాణంపై ప్రజల ఆందోళన - ప్రమాదాలు నివారించేలా చర్యలు తీసుకోవాలని



మడకశిర (జనం రిపోర్టర్) : కర్ణాటక ప్రాంతానికి చెందిన కేఎస్ ఆర్టీసీ బస్సులో ప్రయాణం సురక్షితం, క్షేమం అని ప్రయాణికులకు కర్ణాటక ప్రభుత్వం భరోసానిస్తోంది కానీ మడకశిర నియోజకవర్గం లో మాత్రం కె ఎస్ ఆర్ టి సి బస్సుల్లో ప్రయాణించే వారికి అటువంటి భరోసా లేదు తాజాగా కర్ణాటక ప్రాంతం బెంగళూరు నుండి పావగడకు వెళ్లే మార్గం మధ్యలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మడకశిర నియోజకవర్గం రోడ్డు మీదుగాని కేఎస్ఆర్టిసి బస్సులు వెలుతున్నాయి అయితే ఈ ఆరు నెలల్లో మడకశిర పట్టణంలో జరిగిన కేఎస్ఆర్టిసి బస్సు లు నుండి రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి ఉదాహరణకు రెండు వారాలలో రెండు రోడ్డు ప్రమాదాలు జరిగి మడకశిర పోలీస్ స్టేషన్ ఎదుట రెండు కేఎస్ఆర్టిసి బస్సులు దర్శనమిస్తున్నయి ఈ కేఎస్ఆర్టీసీ బస్సులు పట్టణంలో అతివేగంగా ప్రయాణించడంమే కాకుండా రోడ్డు భద్రతలు పాటించకుండా ఈ కేస్ ఆర్టిసి బస్సులు ప్రయాణం వలన ఎంతోమంది ప్రాణాలు గాల్లో కలిశాయి. కర్ణాటక ప్రాంతానికి చెందిన కేఎస్ఆర్టిసి బస్సుల డ్రైవర్ల నిర్లక్ష్యం వల్లే ప్రయాణికుల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని స్థానికులు వాపోతున్నారని సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి ఆర్.జి.పవిత్ర మండిపడ్డారు ఇప్పటికైనా కర్ణాటక ప్రభుత్వం వెంటనే స్పందించి కేఎస్ఆర్టిసి బస్సు డ్రైవర్లు చేసిన యాక్సిడెంట్లను దృష్టిలో ఉంచుకొని మడకశిరలో యాక్సిడెంట్ అయ్యి మృతి చెందిన వారికి మరియు బస్సు ప్రమాదం వల్ల ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి తగిన న్యాయం చేయాలని కర్ణాటక ప్రభుత్వం తుంకూరు బెంగళూరు పావుగడ ప్రజా ప్రతినిధులకు కర్ణాటక ప్రభుత్వ అధికారులకు బస్సు డిపో మేనేజర్లకు సిపిఐ పార్టీ తాలూకా కార్యదర్శి ఆర్.జి.పవిత్ర కోరారు

# రాబోవు స్థానిక సంస్థ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తాం రాజారపు బిక్షపతి మాదిగ



హసన్ పర్తి మండలం (జనం రిపోర్టర్) :హసన్ పర్తి మండల తహసిల్దార్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్. అనుబంధ సంఘాల రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరాయి. ఈ దీక్షలో ఎంఎస్ పి. జిల్లా ఉపాధ్యక్షులు రాజారపు బిక్షపతి మాదిగ హాజరైతన సంఘీభావాన్ని ప్రకటించినారు ఓయూ విద్యార్థుల అక్రమ అరెస్టులను ఖండిస్తున్నాం.సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ఇచ్చిన మాట నిలుపుకోవాలని గాంధీయ మార్గంలో శాంతియుతంగా దీక్షలు చేస్తున్న విద్యార్థులను. పోలీసులు దాడి చేసి పిడుగులతో దౌర్జన్యంగా దాడి చేసి అక్రమంగాఅరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. తెలంగాణ ముఖ్యమంత్రిరేవంత్ రెడ్డి దొర. నిరసన తెలిపే స్వేచ్ఛను కూడా అరిస్తూ నీ నియంత పరిపాలన కొనసాగిస్తున్నావు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేసి మాదిగలు, మాదిగ ఉప కులాలు నీకు తగిన గుణపాఠం చెప్తారు. అన్నారు రిలే నిరాహార దీక్షలో నమిండ్ల సూర్య మాదిగ,తాళ్ల సంపత్ మాదిగ,మంద వీరస్వామి మాదిగ,రేణి కుంట్ల జెండర్ మాదిగ,రాజారపు స్మరత్ మాదిగ,నమిండ్ల రాజ కొమురయ్య మాదిగ,బండారి సిద్దుమాదిగ,నమిండ్లఐలయ్య మాదిగ,ఎన్ రమేష్ మాదిగ, నమిల్ల అభినవ్ మాదిగ, కట్టుకూరి దినేష్ మాదిగ, రామంచ ప్రభాస్ మాదిగ, రామంచ చరణ్ తేజ మాదిగ, తంబాల సాయి దీప మాదిగ. చింతల నైస్ పాల్ మాదిగ, తదితరులు ఉన్నారు

# మహిళలు కరాటే నేర్చుకోవాలి







రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్) : మహిళలు తమ ఆత్మ రక్షణకు కరాటే నేర్చుకోవాలని శంకరపల్లి సిఐ శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు రవీందర్ యాదవ్ బ్లాక్ బెల్ట్ సిక్స్ డాన్ ఇండియా బుక్ ఆఫ్ ద రికార్డ్ ఏషియా బుక్ ఆఫ్ రికార్డ్ గ్రహీత ఎల్ బి కే షార్ట్ ఫిలిం డైరెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో ప్రదర్శించిన భరోసా షార్ట్ ఫిలిం గ్రూప్ సభ్యులను నటులను ఆయన గురువారం నాడు అభినందించారు ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ కరాటే తో పాటు చదువులో కూడా విద్యార్థులు బాగా రాణించాలని తెలిపారు మహిళల రక్షణ కోసం షీ టీం మరియు పోలీసు యంత్రాంగం కూడా రక్షణ కల్పించే విధంగా ఎన్నో చర్యలు తీసుకుంటుందని నిందితులను పట్టుకుని జైలకు పంపడం కూడా జరిగిందని తెలిపారు మహిళలకు పోలీస్ అండగా అనుక్షణం ఉంటుందని అలాగే మహిళలు కరాటే ను కూడా తప్పకుండా నేర్చుకోవాలని పిలుపునిచ్చారు ఇలాంటి కార్యక్రమాలను చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సేవ ఫౌండేషన్ అధ్యక్షుడు ఆర్ నరేష్ కుమార్ ప్రధాన కార్యదర్శి వేనేంద్ర చారి షార్ట్ ఫిలిం నటులు భవ్య, దీరు, జంగయ్య, అనిల్ కుమార్, హరీష్, ఇంద్రసేన, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.




# రేషన్ కార్డులు పంపిణీ చేసిన చేవెళ్ల ఎమ్మెల్యే “కాలే యాదయ్య



రంగారెడ్డి జిల్లా జనం రిపోర్టర్ (జనం రిపోర్టర్) :ప్రజాపాలనలో భాగంగా శంకర్‌పల్లి మండలం మోకిల గ్రామానికి చెందిన లబ్దిదారులకు మంజూరైన నూతన రేషన్ కార్డు లబ్దిదారులకు బియ్యం పంపిణీ చేసిన చేవెళ్ల స్థానిక శాసనసభ్యులు కాలె యాదయ్యఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మాజీప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ధ్యేయంగా పని చేసే నాయకుడు మా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం

## ఏనాడు రైతుల గోస పట్టించుకోని చొప్పదండి మాజీ ఎంఎల్ఏ రవి శంకర్

## చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్



చొప్పదండి, (జనం రిపోర్టర్) :రైతు సంక్షేమమే ధ్యేయంగా, రైతును రాజు చేసే దిశగా నిరంతరం కృషి చేసేందుకు పని చేస్తున్నది మా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. అనంతరం మహేష్ మాట్లాడుతూ....చొప్పదండి నియోజక వర్గ మాజీ ఎంఎల్ఏ రవి శంకర్ 5 సంవత్సరాలు అధికారం లో వున్నప్పుడు ఏ ఒక్క రోజైన రైతుల గురించి పట్టించుకోలేదు.ఇప్పుడు పదవి పోగానే రైతులు గుర్తుకు వచ్చారా మీకు మీరు అధికారం లో వున్నప్పుడు నారాయణపూర్ జలాశయం నుండి మీరు సంవత్సరానికి ఇచ్చింది కేవలం 2 సార్లు మాత్రమే నీరందించారు.ఆ రెండు సార్లు కూడా మా మేడిపల్లి సత్యం రైతుల కష్టాలు తెలుసుకొని అప్పుడు ధర్నాలు చేస్తే గానీ మీరు నీళ్లు విడుదలచేయలేదు కానీ మా మేడిపల్లి సత్యం నిరంతరం రైతుల మేలు కొరకే పని చేస్తున్నారు.ఇప్పుడు మేము అధికారం లో వున్నప్పటి నుండి నారాయపూర్ జలాశయం నుండి రైతులకు ఎప్పుడు అవసరం వున్నా ఎప్పటికప్పుడు నీళ్లు విడుదల చేసిన ఘనత మా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యంది.మీలా....రైతులను మోసం చేసే ప్రభుత్వం మాది కాదు.రైతుల పక్షాన నిలబడే ప్రభుత్వం మా కాంగ్రెస్ ప్రభుత్వం.చొప్పదండి నియోజక రైతుల కోసం రాత్రింబవళ్ళు కష్టపడుతున్న నాయకుడు మా ఎంఎల్ఏ మేడిపల్లి సత్యం.మీరు అధికారం లో వున్నప్పుడు అబద్దాలతో పూట గడుపుకున్నారు,అధికారం కొల్పోయాక కూడా అదే దోరణిలో వున్నారు ఒకటి గుర్తుపెట్టుకోండి చొప్పదండి అభివృద్ధి అంటే మేడిపల్లి సత్యం,మేడిపల్లి సత్యం అంటే చొప్పదండి అభివృద్ధి అని మహేష్ అన్నారు.

# టంగుటూరు నుండి మెహిదీపట్నం నూతన బస్సు ప్రారంభించిన నియోజకవర్గ ఇన్చార్జి భీమ్ భరత్ గారు



రంగారెడ్డి జిల్లా (జనం రిపోర్టర్) :శంకర్ పల్లీ మండలం టంగుటూర్ గ్రామంలో నూతనంగా ఆర్ టి సి బస్సు ను ప్రారంభించిన చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పామేన భీమ్ భరత్



గారుమరియు వీరితో పాటుగా పాల్గొన్న సీనియర్ నాయకులు కృష్ణ రెడ్డి, రాజీ రెడ్డి , శ్రీనాథ్ గౌడ్ , ప్రజా ప్రతినిధులు మొయినాబాద్ మండల అధ్యక్షులు మానయ్య గారు, ఆయా గ్రామ అధ్యక్షులు , సీనియర్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మాజీ సర్పంచ్ లు ,తదితర నాయకులు పాల్గొన్నారు.....

# గోదావరిఖని వన్ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక ప్రాంతాలను ఆకస్మికంగా అర్ధరాత్రి తనిఖీ చేసిన రామగుండం పోలీస్ కమీషనర్....



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 13. రామగుండం పోలీస్ కమీషనరేట్ గోదావరిఖని ప్రాంతం యందు రాష్ట్రంలో నలుమూలల నుంచి వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజలు ఇక్కడ వచ్చి నివసిస్తూ సింగరేణిలో, ఫర్టిలైజర్ ఎన్టిపిసి పవర్ ప్లాంట్ యందు పనిచేస్తూ ఇక్కడ వివిధ ప్రాంతాలకు చెందిన వ్యక్తులు ఉంటారు కాబట్టి వారి యొక్క జీవనశైలి అనేది వేరువేరుగా, ప్రత్యేకంగా కొనసాగుతూ ఉంటుంది, అంతేకాకుండా వేర్వేరు రాష్ట్రాలు ఒడిశా, బీహార్, ఉత్తరప్రదేశ్, రాజస్థాన్, చతిస్గడ్, మధ్యప్రదేశ్ తదితర



ప్రాంతాల నుంచి వచ్చి ఇక్కడ పనులు చేస్తూ ఉంటారు. ఇలాంటి ప్రదేశంలో ఉన్న సమస్యలను స్వయంగా తెలుసుకోవడానికి రామగుండం పోలీస్ కమీషనర్ అంబటి కిషోర్ ఝా రాత్రి సమయంలో సుమారు 12 గంటల సమయంలో అర్ధరాత్రి సిబ్బందితో యుక్తంగా సంజయ్ గాంధీ నగర్ రైల్వే ట్రాక్, సేవన్ ఎల్ పి, 5 ఇంక్లైన్ ఏరియా సి ఎస్ పి ఏరియాలను ఆకస్మికంగా తనిఖీ చేసి చెక్ చేయడం జరిగింది. ఈ ప్రదేశాలలో బొగ్గును అక్రమంగా తీసుకోవడం, గంజాయిని సేవించడం,సింగరేణి సంబంధించిన ఇనుప వస్తువులను దొంగిలించడం, చేస్తూ ఉంటారు అలాంటి అసాంఘిక కార్యక్రమాలను అరికట్టడం కోసం, సిపి, డీసీపీ పెద్దపల్లి, గోదావరిఖని ఏసిపి ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆకస్మికంగా తనిఖీ చేయడం జరిగింది. స్వయంగా తిరిగి ఇక్కడ ప్రాంతాల గురించి అడిగి తెలుసుకుని, ఇక్కడ జరిగే చట్టావ్యతిరేకమైన చర్యల పైన కఠినమైన చర్యలు తీసుకోవాలని సిబ్బందికి ఆదేశించినైనది. సిపి వెంట పెద్దపల్లి డిసిపి పి కరుణాకర్, గోదావరిఖని ఏసిపి ఎం. రమేష్, సిఐలు ఇంద్రసేనారెడ్డి, రవీందర్, లింగమూర్తి, గోదావరిఖని సబ్ డివిజన్ ఎస్ఐలు, సిబ్బంది, స్పెషల్ పార్టీ తదితరులు పాల్గొన్నారు.

# పెదకాకాని ఆటోవాలా నిజాయితీ




పెదకాకాని (జనం రిపోర్టర్) :పెదకాకాని ఆటో నడుపుతూ జీవన సాగిస్తున్నటువంటి సుబ్బారావు నిజాయితీ ఆటోలో పోగొట్టుకున్న విలువైన వస్తువులను తిరిగి లింగంగుంట్ల సుబ్బారావు తన ఆటోలో కార్తికేయ హోటల్ వద్ద కడపకు చెందిన విశ్వనాథరెడ్డి గురువారం ఉదయం ఆటో ఎక్కి బైపాస్ వద్ద తన బ్యాగును ఆటోలో మర్చిపోయి ఆటో దిగి అక్కడి నుండి వెళ్లిపోయాడు తర్వాత ఆటోవాలా లింగంగుంట్ల సుబ్బారావు తీసి చూడగా దానిలో లాప్టాప్ ఏటీఎం కార్డులు డ్రైవింగ్ లైసెన్స్ దుస్తులు తాళాలు ఉన్నాయి ఫోన్ నెంబర్ సాయంతో పోగొట్టుకున్న వ్యక్తికి తిరిగి బ్యాగును అందజేసి తన నిజాయితీ ని నిరూపించుకున్నాడు ఈ సందర్భంగా పలువురు ఆటో నడుపుతున్నటువంటి లింగంగుంట్ల సుబ్బారావుకు అభినందనలు తెలిపారు

# సాగు నీటి కోసం రోడ్డెక్కిన రైతన్నలు

## కనికరం లేని కాంగ్రెస్ సర్కారుపై కర్షకుడి కన్నెర్ర

### నీళ్లు ఇవ్వకుంటే కలెక్టరేట్ ను ముట్టడిస్తాం అని హెచ్చరిక

### రైతు ధర్నాకు మద్దతుగా బిఆర్ఎస్

### ధర్నాకు బయలు దేరినా సుంకె రవిశంకర్ హౌస్ అరెస్టు చేసిన పోలీసులు



గంగాధర,(జనం రిపోర్టర్) :ఒక్క తడికి నీరిస్తే పంటలు పండేవి.నోటికాడి బుక్క నేలపాలైందని,కనికరం లేని సర్కారును మునుపెన్నడూ చూడలేదదటూ పంటలు ఎండిపోతున్నా ప్రభుత్వం సాగునీళ్లు ఇవ్వడం లేదని రైతులు రోడ్డెక్కుతున్నారు.గురువారం కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గంకు చెందిన రైతులు, గంగాధర మండల కేంద్రం మధురానగర్ చౌరస్తా లో జాతీయ రహదారిపై ధర్నా చేశారు.ఈ ధర్నాకు మద్దతుగా చొప్పదండి మాజీ శాసన సభ్యులు సుంకె రవిశంకర్ బయలు దేరగా ఆయనను గృహ నిర్బంధం చేసారు.నియోజకవర్గ బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మద్దతూ తెలుపుతూ వారితో పాటు రోడ్డుపై బైటయించేందుకు ప్రయత్నయించగా పోలీసులు చెదర గొట్టి బిఆర్ఎస్ నాయకులను అరెస్టు చేసారు.ఎల్లంపల్లి నుండి నారాయణపూర్ చెరువులోకి నీటిని నింపి తద్వారా కాలువల ద్వారా నీటిని సరఫరా చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నీరందకపోతే దాదాపు వేలాది ఎకరాలలో పంట నష్టపోతామని రైతులు వాపోయారు.నీళ్లు వదలకపోతే కరీంనగర్ కలెక్టరేట్, ఎస్ఈ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.దాదాపు 100 మంది రైతులు పాల్గొన్న ఈ ఆందోళనను పోలీసులు జోక్యం చేసుకుని విరమింపజేశారు.నిరసన తెలిపేందుకు వెళితే అరెస్టు చేస్తారామాజీ ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ముందుచూపు లేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధతతో కాళేశ్వరం జలాలు సకాలంలో అందించక పోవడంతోనే రైతులకు ఈ దుస్థితి వచ్చిందని, కాళేశ్వరం జలాలు విడుదల చేస్తే కేసీఆర్కు పేరు వస్తుందన్న అక్కస్సుతో రేవంత్ రెడ్డి రైతులను అరిగోస పట్టిస్తున్నాడని మండిపడ్డారు.పదేండ్లుగా నీటి కరువును చూడలేదని, జలాశయాల్లో నీరు ఉన్నా ఇవ్వలేని దద్దమ్మ సర్కారు అంటూ మండిపడ్డారు.ఎండిన పంటలకు తక్షణమే ఎకరాకు 20 వేల పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ రోజున రైతాంగమంతా ముక్తకంఠంతో ముఖ్యమంత్రిగా కేసీఆర్ రావాలని గట్టిగా కోరుకుంటున్నారన్నారు. ఆయన పాలనలోనసే వ్యవసాయం ఒక స్వర్ణ యుగంగా మారిందని రైతులే మాట్లాడుకుంటున్నారని తెలిపారు.స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చివరి ఆయకట్టు వరకు నీటి ఇస్తా అని ప్రగల్బాలు పలికాడని,ఈ రోజు అడిగితే రైతులను దాబాయిస్తున్నాడని మండిపడ్డాడు.నువ్వు మేడిపల్లి సత్యం కాదని మేడిపల్లి అసత్యం అని అన్నారు.ఎమ్మెల్యేకు చిత్తశుద్ధి ఉంటే రైతులను దాబాయించడం కాదు,గ్రామాల్లో ఎండిపోయిన పంటలను పరిశీలించి రైతులకు ధైర్యం ఇవ్వాలన్నారు.త్వరలో ఎండిపోయిన పంటలపై రైతులకు బాసటగా నిలిచేందుకు కార్యక్రమం రూపొందిస్తున్నామన్నారు.నియోజకవర్గంలోని అన్ని మండలాలను తిరిగి రైతులకు అండగా నిలుస్తామన్నారు. ప్రభుత్వాన్ని నిలదీసేందుకు రాబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రభుత్వాన్ని నిలదీసేందుకు మా నాయకులు హరీష్ రావు కేటీఆర్ సిద్ధమవుతున్నారని ఎద్దు ఏడ్చిన వ్యవసాయం,రైతు ఏడ్చిన రాజ్యం నిలువలేదన్నారు.కాంగ్రెస్ సర్కారు అబద్దాలతో కాలం గడుపుతోందని విమర్శించారు.రానున్న రోజుల్లో గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ అంటేనే తరిమితరిమి కొట్టే దుస్థితి తెచ్చుకొంటున్నారు అని అన్నారు.

## గీర్వాణి పాఠశాలలో ముందస్తుగా హెూళి పండుగ వేడుకలు



చొప్పదండి, (జనం రిపోర్టర్) : గీర్వాణి విద్యాలయంలో గురువారం నాడు ఘనంగా హెూళి పండుగ వేడుకలు జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ కొండ గంగయ్య మాట్లాడుతూ మన హిందువులు జరుపుకునే ముఖ్యమైన పండుగలలో హెూళి పండుగ ఒకటని, ఈ పండగను ప్రేమ, ఐక్యత మరియు సంతోషానికి సంకేతంగా భావిస్తారని, చిన్న పెద్ద తేడా లేకుండా పరస్పరం అందరూ ఒకటనే భావంతో రంగులు జల్లుకుంటూ ఆనందంగా జరుపుకుంటారని హెూళి పండుగ విశిష్టత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది. అనంతరం విద్యార్థులందరూ రంగులు జల్లుకుంటూ ఆనందంగా ఆటపాటలతో ఆడి పాడారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అందుర్తి లత పాఠశాల కోఆర్డినేటర్స్ కోడూరి నాగరాజు, సిరిపురం శ్రీనివాస్, ఉపాధ్యాయులు సుమలత, సిరి చందన, కీర్తి ప్రియ, అక్షయ, సంజన, అనూష, వనజ, యోగ మాస్టర్ సత్తినేని శ్రీనివాస్ విద్యార్థులు పాల్గొన్నారు.

## పోలీస్ కమీషనరేట్ పరిధి ఎస్ ఐ లతో సమీక్షా సమావేశం....

### సంఘటన జరిగిన తక్షణమే స్పందించాలి ఎస్ ఐ లకు పలు సూచనలు...

### పోలీస్ కమీషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా...



రామగుండం(జనం రిపోర్టర్) :రామగుండం:మార్చ్ 13. రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి మంచిర్యాల జోన్ పరిధిలో పని చేస్తున్న ఎస్ ఐ లతో రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.... ప్రతి ఒక్క అధికారి మీ వ్యక్తిగత జీవితానికి, మీ సిబ్బంది జీవితాలకు విలువనివ్వాలి, సిబ్బందితో మాట్లాడి దర్బార్ లాంటివి నిర్వహిస్తూ ఏదైనా సమస్యలు ఉంటే వారికి పెద్ద లాగా ఉండి పరిష్కరించాలి, క్రమశిక్షణ, నిబద్ధత తో కష్టపడి సరైన మార్గంలో విధులు నిర్వహించిన్నప్పుడు గుర్తింపు వస్తుంది అని తెలిపారు. ఏదైనా సంఘటన జరిగినప్పుడు త్వరితగదిగిన స్పందించి వ్యక్తిగతంగా సంఘటన ప్రాంతానికి వెళ్లాలి, ఏదైనా సంఘటన జరిగినప్పుడు తక్షణమే స్పందించి సంఘటన స్థలానికి చేరుకున్నట్లయితే విలువైన సమాచారం అనేది దొరుకుతుంది . మంచి పని అనేది ఒకేసారి చేయడం కాకుండా నిరంతరం కొనసాగించాలి, మనం చేసే మంచి పని భవిష్యత్తు తరాలు గుర్తించేలా చేయాలి, ఏదైనా మంచి పని చేసినప్పుడు రివార్డుతో అభినందించడం జరుగుతుందన్నారు. మొట్టమొదటిగా స్వీయ రక్షణ పాటించాలి. ఏదైనా సంఘటన జరిగినప్పుడు ఒంటరిగా వెళ్లకూడదు. ఎవరైనా ఒకరు తోడుగా ఉండాలి, ఏదైనా సమస్య వచ్చినప్పుడు పరిస్థితులకు అనుగుణంగా వెంటనే నిర్ణయాలు తీసుకోవాలి, ఇలాంటి నిర్ణయాలు తీసుకోకుండా సమయం వృధా చేయడం పెద్ద తప్పు అవుతుంది. మీ సంకల్ప, నిబద్ధత మీకు గౌరవాన్ని ఇస్తుందని తెలిపారు.



# పులుమామిడి ప్రాథమిక పాఠశాల లో మొదటి వార్షికోత్సవ వేడుకలు..!!

## ముఖ్య అతిథులుగా హాజరైన మండల తాసిల్దార్ జయరాం, ..!!

వికారాబాద్ జిల్లా ప్రతినిధి : నవాబుపేట్ ( జనం రిపోర్టర్): గురువారం నవాబు పేట్ మండల పరిధిలోని పులుమామిడి ప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సిహెచ్ వెంకటయ్య ఆధ్వర్యంలోఘనంగా వార్షికోత్సవాలు నిర్వహించారు..ఈ కార్యక్రమానికి ముఖ్య ,అతిథులుగా నవాబు పేట్ మండల తాసిల్దార్ జయరాం, మండల అభివృద్ధి అధికారి సి అనురాధ, గ్రామ పంచాయతీ కార్యదర్శి నీతిన్,విద్యార్థులు ఒక ప్రణాళిక ప్రకారంగా చదవాలన్నారు. తల్లిదండ్రులు విద్యార్థుల పై ఒత్తిడి తెవద్దన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి మంచి స్థాయికి రావాలన్నారు. చెడు మార్గంలో పయనించవద్దని, అన్నారు. విద్యార్థులు చేసిన, నాట్యాలు, పాటలు, డ్యాన్స్ లు ఆకట్టుకున్నాయి. పులుమామిడి ప్రాథమిక పాఠశాల యొక్క నిబంధనలు సమాజ అభివృద్ధికి విద్య మూలం ప్రతి ఒక్కరూ విద్యావంతులైనప్పుడే దేశ ప్రగతి సాధ్యమవుతుంది. ఈ విషయాన్ని గమనించి మన గ్రామం నుంచి చిన్నారులను. ఇద్దరు అందించాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారకంలో అనేకమైన మార్పులు ఇటువంటి మార్పులు మౌలిక స్వరూపంలో ప్రగతి స్థానాన్ని ఇటువంటించిన ప్రదక్షి సిమ్ము అభివృద్ధి ఎజెండగా మలుచుకొని అనేక కార్యక్రమాలు తీసుకున్న చాలా సంతోషకరం 2030 నాటికి భారతదేశం ప్రపంచంలోనే అత్యధిక యువజనబా గల దేశంగా అవతరించబోతుంది. అందుకనిగా యువతకు జ్ఞానతమైన విద్యను కల్పిస్తూ సమ్మేళిత నిష్పక్షిక నాణ్యమైన విద్యను అందుబాటులోకి తీసుకురావడమే నూతన జాతీయ విద్యా విధానం 2020 లక్ష్యం. అందువలన ఉమ్మడి జాబితాలో ఉన్న విద్యను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేస్తున్నాయి. అందుకు అనుకున్నాంగానే పేద విద్యార్థులకు విద్యను అందించే పాఠశాలలో బలోపేతం చర్యలు తీసుకుంటున్నాయి.ఉన్న స్థానం నుండి ఉన్నత స్థానానికి తీసుకు వెళ్ళగలిగే శక్తివంతమైన సాధనం విద్య. సారాంశాన్ని. రంగరించి వ్యక్తిత్వాన్ని నిర్మించి విద్యను బోధించిన విజ్ఞానాన్ని పెంపొందించి. సుశిక్షితమైన పౌరులను అందించే దేశభక్తిని నిలువెళ్ల నింపే భారతదేశాన్ని. విద్యా పీఠంపై పున ప్రతిష్టించే గురుత్తర బాధ్యత ఉపాధ్యాయుడిదే.

### పులు మామిడి గ్రామం యొక్క పాఠశాల చరిత్ర...!!

ఈ పాఠశాల 1956లో స్థాపించబడింది ఎందరో పౌర్ణమి ఉత్తములుగా తీర్చిదిద్దుతూ సమాజానికి ఇప్పటికే అందిస్తున్న ఆదర్శంగా నిలుస్తున్నది. ఈ పాఠశాల నుండి విద్యార్థులు డాక్టర్లు లాయర్లు ఉపాధ్యాయులు పోలీసులు రాజకీయ నాయకులుగా పరిపాలకులుగా ఎందరినో తీర్చిదిద్దింది ఈ బడి పాఠశాలలోని పిల్లలకు స్థలం సరిపోదని భావించి గొప్ప మనసు కలిగిన వారు కీర్తిశేషులు ఎన్నారం రాజయ్య దంపతులు సుమారు ఎకరం పైన భూమిని ఇచ్చిఆదర్శమూర్తులుగా స్మరించుకుంటున్నాం.

### ప్రభుత్వం కల్పిస్తున్న మౌలిక వసతులు..

సంవత్సరానికి రెండు జతల స్కూల్ డ్రెస్ ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ.సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వారానికి మూడుసార్లు గుడ్లు వారానికి మూడుసార్లు రాగిజావ శరీర ఎదుగుదలకు ఆట వస్తువులు ఏర్పాటు మధ్యాహ్న భోజనం మండించుటకు వంటశాలకు నియమించడం విద్యార్థులకు సమస్యలకు రెండుసార్లు వైద్య పరీక్షలు ఇలాంటివి ఎన్నో ప్రభుత్వం చే పిల్లలకు విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత విద్య

### ప్రతి ప్రభుత్వ పాఠశాలలో పాఠశాల యొక్క ప్రత్యేకతలు...!!

అనుభవం అంకితభావం ఉన్నత విద్యార్హత కలిగిన ఉన్న ఉపాధ్యాయులచే బోధన డిజిటల్ తరగతులు ఏర్పాటుకు దాతలుచే ఫ్యాన్లు టీవీ ప్రొజెక్టర్ ఏర్పాటు చేసి అర్థవంతమైన బోధన చేయడ ఇంగ్లీష్ మీడియం పాఠశాల ఇంగ్లీష్ పై ప్రత్యేక బోధన విశాలమైన అల్లదగాకరమైన తరగతి గదులు ఏర్పాటు వెనుకబడిన పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ వహించడంకిల్ల స్థాయిని బట్టి ఏబిసి గ్రూపులుగా వారిని విభజించి దానికి అనుబంధంగా బోధన చేయడంగురుకులల్లో మోడల్ స్కూల్ లలో ఎంపికకు ప్రత్యేక తరగతులు మెలుకువలు నేర్పటందాతలు చే వచ్చే సంవత్సరంకు ఉచిత రాత పుస్తకంలో అందిస్తున్నా లైబ్రరీ కార్నర్ ద్వారా పిల్లలకు కథలు పద్యాలు నైతిక విలువలు పెంపొందించే పుస్తకాలు చదవటకొరకై లైబ్రరీ పీరియడ్ ఏర్పాటు చేయడం. ప్రతిరోజు ప్రార్థనలో వారానికి ఒక పద్యం నేటి నుంచి మాట నేటి ప్రశ్న తెలుగు పదం ఇంగ్లీష్ పదం వారానికి ఒక ఎక్కం చెప్పడం శారీరక మానసిక ఎదుటకు యోగ ఆటలతో పాటు పాఠశాల బ్యాండు ద్వారా డ్రిల్ చేయడంపిల్లల్లో నాయకత్వ లక్షణాలను పెంపొందించాలని భావనతో ప్రతి నెల మూడో శనివారం బాలసభ నిర్వహిస్తున్నాం ప్రతి సంవత్సరానికి ఒకసారి జనవరి 26 ఆగస్టు 15 ఉత్సవాలు వార్షికోత్సవాలలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నాం ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ఉండాలని మా పిల్లలపై టైప్ బెల్ట్ గుర్తింపు కార్డులను దాతలు చేయిపించాం ప్రతి నెల ప్రతి విద్యార్థి తల్లిదండ్రులకు సమావేశం ఏర్పాటు చేస్తున్నాం ప్రతి విద్యార్థి ఆడుకోవడానికి ప్రతి ఆట పరికరాలలో ఏర్పాటు చేశాంప్రతి విద్యార్థి స్థాయిని బట్టి గ్రూపులుగా విభజించి వారికి అర్థమయ్యేలా ఏర్పాటు చేసి విద్యను బోధిస్తున్నాం. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల దారిని పైకి రావాలని కావున పిల్లలందరూ ప్రభుత్వ పాఠశాలలో చదివించాల్సిందిగా ప్రతి గ్రామంలో పెద్దలకు సూచిస్తూ ఈ విద్యా విజ్ఞానంలో మాకు సహకరిస్తున్న గ్రామ పెద్దలు ప్రత్యేక ధన్యవాదాలు గ్రామంలో ఉన్నటువంటి పెద్దలకు గ్రామస్తులకు తల్లిదండ్రులకు యువకులకు తెలియజేయునది మన గ్రామంలో ఉన్న బడి ఏడు పిల్లలందరినీ మన ఊరు బడిలోనే చేర్పించి మనబడిన అభివృద్ధి చేయడమే మీరందరూ సహకరించాలని ఉపాధ్యాయుల బృందం కోరుతున్నారు ఈ కార్యక్రమంలోఈ కార్యక్రమంలో నవాబుపేట్ మండలం ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్ మల్లేశం, పులుమామిడి ఉన్నత పాఠశాల ఉపాధ్యాయుడు హనుమంతు, గ్రామం పంచాయతీ కార్యదర్శి నితిన్, పాఠశాల ఎస్ఎంసి చైర్మన్ సైనా బేగం, వివిధ పాఠశాలల గణపతి, రాజశేఖర్, రిటైర్డ్ ఉపాధ్యాయుడు కళ్యాణ్ రావు, కృష్ణారెడ్డి, పిఆర్టియు అధ్యక్షులు విజయ్ కుమార్, వివిధ గ్రామాల ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్లు, పూలపల్లి, అక్నాపూర్, ఎల్లకొండ, లింగంపల్లి, చిట్టి గడ్డ రైల్వే స్టేషన్, హెడ్మాస్టర్, జనార్ధన్ మైపాల్, ప్రదీప్, బాలు, రమేష్, నవాబుపేట్ ఎస్సై అరుణ్ కుమార్, పులు మామిడి గ్రామ మాజీ ఉపసర్పంచ్ , సుధాకర్, వికారాబాద్ జిల్లా డీలర్ల సంఘం అధ్యక్షుడు జోకా రెడ్డి, రామకృష్ణారెడ్డి, అంగన్వాడీ టీచర్లు, సంపత్ కుమారి, పద్మ, భవాని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, గోపాల్, పూలమ్మ,ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

















# పేదల గృహ నిర్మాణాల కోసం అదనపు ఆర్థిక సహాయం



డోన్, ( జనం రిపోర్టర్): డోన్ మున్సిపాలిటీ పరిధిలో అసంపూర్తి ఇళ్ల నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం అదనపు ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు ఏ ఈ వీరేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా ఏ ఈ వీరేంద్ర మాట్లాడుతూ ఎస్సీ,బీసీ, ఎస్టీ, పివిటిజి లకు గృహాలు మంజూరై ఇంకను వివిధ దశల్లో అసంపూర్తిగా నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందించేందుకు అనుమతిస్తూ జిఓఆర్ టి నంబర్ 9 ద్వారా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. స్వర్ణాంధ్ర విజన్ లక్ష్యంలో భాగంగా 2029 నాటికి 'అందరికీ ఇళ్లు' నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా అసంపూర్తి నిర్మాణంలో ఉన్న గృహాలను పూర్తి చేయడానికి అదనపు ఆర్థిక సహాయం అందిస్తుందన్నారు. ఇళ్లు మంజూరై ఇంకనూ వివిధ దశల్లో నిర్మాణాల్లో ఉన్న ప్రస్తుత యూనిట్ విలువ 1.80 లక్షల రూపాయలకు అదనంగా ఎస్సీలకు 50 వేలు, బీసీలకు 50 వేలు, ఎస్టీలకు 75 వేలు, పివిటీజీలకు లక్ష రూపాయలు చొప్పున అదనపు సాయం అందిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. దీంతోపాటు స్వయం సహాయక సంఘాల సభ్యులకు 35 వేల రూపాయల నుండి లక్ష రూపాయల వరకు రుణం పొందవచ్చున్నారు. ఈ అవకాశాన్ని గృహ లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# రాయికోడ్ యుపిఎస్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



అమరచింత/వనపర్తి ప్రతినిధి/నర్వ (జనం రిపోర్టర్) :నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామ యుపీఎస్ పాఠశాలలో గురువారం విద్యార్థులు స్వ పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు భోదించి పలువురిని ఆకట్టుకున్నారు.కలెక్టర్ సాయి గణేష్,డీఈఒ సందీప్ కుమార్,ఎంఈఓ జి మానస,కాంప్లెక్స్ హెచ్ఎం లోకేష్,హెచ్ఎం గా హర్షవర్ధన్ లు వ్యవహరించారు.పాఠాలు బోదించి ప్రతిభ కనబరిచిన వారికి ఉపాధ్యాయులు బహుమతులు అందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాయల్ హెన్నా,ఉపధ్యాయినిలు రాధా,రాణి,నర్మద, కవిత విద్యావాలంటీర్లు వసీమా,ఎన్ నర్సింలు విద్యార్థులు విద్యార్థ తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

# గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాల లో పేదోడికి వైద్యం అందరిని ద్రాక్ష
















గుంటూరు( జనం రిపోర్టర్)గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో పేదలకు తప్పని తిప్పలు వైద్యం కోసం జిజిహెచ్ కు పరుగులు పెడుతుంటే ఓపి దగ్గర నుంచి వైద్యం వందే వరకు చుక్కలు చూడాల్సిందే బతికుండగానే నరకం చూపిస్తున్న స్టాప్ పల్లెటూరు నుంచి వచ్చే వారికి అర కోరా వైద్యం కోసం గంటల కొది క్యూలైన్లో అగచాట్లు ఓపి వ్రాయించుకోవాలంటే ఆధార్ కార్డు ఉండాలి ఆధార్ తో లింక్ ఉన్న మొబైల్ ఫోన్ కావాలి లేకుంటే అగచాట్లు తప్పవు డిజిటల్ యుగంలో వైద్యం నెంబర్ ఉంటేనే ఓపి ఆధార్ తో లింక్ అయితేనే ఓపి తిప్పుల మామూలు తిప్పలు కావు పేదోడికి చుక్కలు చూడాల్సిందే కనపడాల్సిందే ఒక పక్కన రోగంతో బాధపడుతూ మరోపక్క క్యూ లైన్ లో మరోపక్క డాక్టర్ కోసం అగచాట్లు తప్పవు సినిమాను తలపించే సన్నివేశాలు సెక్యూరిటీ గార్డ్ నుంచి మొదలుకొని వార్డు బాయ్ వరకు అందరూ హీరోలే తరుముతున్న తరుముతున్న వైద్యం కోసం వచ్చిన పేద ప్రజలకు నడ్డి విరుస్తున్న వైనం అయినా చుక్కలు చూడాల్సిందే చుక్కలు కనపడతాయి ఎంతోమంది సూపర్నెంట్లు మారిన ఎంతో వైద్యం అందిస్తున్న పనిచేసే స్టాపు దగ్గర మొదలుకుంటే ప్రతి వార్డులో కనిపించే దృశ్యాలు రోగులపై వివక్ష కానరాని వైద్యం చూపించుకుంటే చూపించుకోండి లేకపోతే వెళ్లిపోండి అంటూఏ బెదిరింపులు బొకాయింపు ఎంతమంది వస్తున్న వైద్యం చేస్తానంటున్న పనిచేస్తున్నటువంటి స్టాప్. మరియు సూపర్నెంట్ రికమండేషన్ ఉందా ఫోన్ కొట్టు వైద్యం పట్టు పిఆర్వోలు వారి విధానం వేరు తెలిసినవారా వైద్యం చేపిస్తాం తెలియనివారా మేం బిజీగా ఉన్నాం అంటూ బుకాయింపు వారికి ఉపయోగముంటేనే పనవుతుంది వారు ఏం చేయాలన్నా వారి చేతుల్లోనే ఉంటుంది ఒక పక్కన ప్రమోషన్లు ఒక పక్కన లాబింగ్ ఒక పక్కన కాసులు జేబులో నిండితేనే పనులు డబ్బులు వసూలు చేయడం నేరమని తెలిసినా కనపడకుండా రోగుల దగ్గర డబ్బులు వసూలు వారికి నచ్చిన విధంగా వైద్యశాలాన్ని మార్చుకోవటం సమగ్ర వైద్యశాలలో పెత్తనం చేయుట మాకంటూ తిరుగు ఉండదు అంటూ నేను చెప్తేనే ఏదైనా అవుతుందని వార్నింగు బొకాయింపు వార్నింగ్ అంతే కాకుండా పేదోడి వైద్యం కోసం వచ్చిన ప్రతి వారి దగ్గర పార్కింగ్ పేరు తోటి ప్రజల్ని ముప్పయాతనలు పెడుతున్న సెక్యూరిటీ పార్కింగ్ పేరు తోటి వసూలు చేస్తున్నటువంటి బైకులు ఆటోలు కార్లకు ఇలా ఒక రేటు చొప్పున డిమాండ్ చేస్తున్నటువంటి కాంట్రాక్టర్లు వారి వర్కర్స్ ఇలా అనేకమైన దృశ్యాలు వైద్యశాలలో రోగులు రోగుల బంధువులనే బజారున పడేస్తున్న వైనం మీరు స్టాప్ మీరు వైద్యుల మీరు వైద్యశాలలో పనిచేస్తున్నారా మీకు రాజభోగం వాళ్లకు ఫ్యాన్లు కుర్చీలు రెస్ట్ రూములో రోగాల పడిన వారికి ఉండవలసిన స్థలాలలో మంచాలు బెడ్లు వారి సొంతం ప్రత్యేకమైన బాత్రూంలో విలాసవంతమైన రూములు వారి సొంత ఆ రూముల్లోకి ఎవరు పోకూడదు ఎవరు రాకూడదు వారి చెప్పింది చెప్పినట్టు చేయాలి చెప్పినట్లు చేయాలి గీత గీస్తే గీత దాటకూడదు ఇలా ప్రతిచోట ప్రతి వార్డులో ఇలానే ఉంటుంది ఇక్కడ కూర్చోకూడదు ఇక్కడ తినకూడదు ఇక్కడ ఉండకూడదు అంటూ బెదిరింపులు ఇలా వారికి అనేక సౌకర్యాలు పేదోడికి మాత్రం కూర్చోవడానికి కనీసం బల్లలు కాదు కదా నడిరోడ్డు మీద రోడ్డుపైనే కూర్చోవాలి పండుకోవాలి చలి ఎండ దోమలు ఇలా ఏదైనా గాని రోగిని చూస్తానికి వస్తే ఇక చిదరింపులు బయటకు తోసేయటాలు బయటకు నెట్టటాలు బయటికి పోమ్మని అరవట్టాలు






పెద్ద హాస్పిటల్ గా పేరు ఉన్న ఎంతోమంది డోనర్స్ వస్తున్నా. ఆర్థిక సాయం చేస్తున్న రాజకీయ నాయకులు వైద్యం కోసం హాస్పటల్ అభివృద్ధి కోసం అన్ని సమకూరుస్తున్న అందరిని ద్రాక్ష మంచిది పేదోడి వైద్యం పేదోడి నడ్డి విరుస్తున్న స్టాపు క్యూ లైన్ లో మొదలుకొని డాక్టర్ దగ్గరికి వెళ్లే చేరేవరకు అగచాట్లు తప్పవు లేకుంటే కావాలంటే నరకం చూడాల్సిందే వైద్యం కావాలంటే నరకం చూడాల్సిందే ఒక పక్కన సెల్ఫోన్తో ఆటలు సుత్తి మాటలు కేకలు వేయటం ఇలా అనేకమైన సలహాలు ఏదో చేస్తున్నామని రోగులకు అన్నీ చేస్తున్నామని మేము చూస్తామని చెప్పి పట్టించుకోని స్టాపు .ఒక పక్కన స్టాప్ చాలామంది ఉన్నా ప్రతి రూమ్ కి వార్డుబాయ్ ఉన్న పేషెంట్ వారే స్ట్రక్చర్ని నెట్టుకుంటూ పేషెంట్ ని అన్ని పరీక్షలకు తిప్పాలి హాస్పిటల్లో పనిచేస్తున్నటువంటి వార్డుబాయలు మాత్రం మాత్రం పైపైన సెల్ఫోన్తో మాటలు చెత్త కబుర్లు పట్టించుకోని వైనం పేషెంట్ ని చచ్చిన చావని అంటారు గాని వారికి ఏమి కావాలో కనీసం మానవత్వం తోటి గైడ్ చేయలేని స్టాప్ మానవత్వం చచ్చిపోయింది రోగానపడి గవర్నమెంట్ ప్రభుత్వ ఆసుపత్రికి వస్తే కొందరికి వైద్యం అన్నట్లు రికమండేషన్ ఉంటేనే వైద్యం చేసినట్లు ఉంటుంది ఒక పక్కన ఆస్పత్రిలో స్టాప్ గా పని చేస్తున్నటువంటి వారు వారి బంధువులకు ఏదైనా రోగం వస్తే వారు వెంటనే వారికి తెలిసిన డాక్టర్ దగ్గరికి తరలించి హుటాహుటిన వైద్యం చేయిస్తారు మీ దగ్గర హాస్పటల్లో పని చేసేవారు లేరా అయితే మీకు వైద్యం అందదు ప్రతి వార్డులో ఒక విషాదకర సంఘటన పెత్తనం చెయ్ రోగులపై దౌర్జన్యం చెయ్ ఇలా అనేకమైన సంఘటనలు చూస్తూనే ఉంటాం. ఊడ్చేది దగ్గర నుంచి మొదలుకొని రూములు తుడిచే వాళ్ళు బట్టలు తీసే వాళ్ళు వార్డు బాయలు స్టాప్ నర్సు ఇలా అందరూ ఎవరికి నచ్చిన విధంగా పేషంట్లపై దురుసు ప్రవర్తన బయటికి గెంటేయటం బయటికి పొమ్మని బెదిరించడం అనేకమైన సంఘటనలు మానవత్వం చచ్చిపోతుంది మనుషులుగా చచ్చిపోతున్నారు వైద్యం చేయవలసిన వైద్యశాలలో రాసలీలలు. కుళ్ళు జోకులు సెల్ఫోన్తో ముచ్చట్లు మాటలు జోకులు అటు ఇటు తిరగటాలు సమయాన్ని వృధా చేయటాలు బాధ్యతలేని మానవత్వం లేని కొందరు మనుషులు పనిచేస్తున్నటువంటి మానవ మృగాలు ఒక పక్కన ప్రజలకు వైద్యం అందిస్తున్నామని ఎంతో మంది వస్తున్నారని మాకు స్టాప్ సరిపోవట్లేదని ఎంతమందికి మేం వైద్యం చేయాలని ఇలా చెప్పుకుంటూ కాలయాపన చేస్తూ చూస్తున్నా వైనాం ప్రతిచోట కనిపిస్తూనే ఉంటుంది

అయినా పట్టించుకోని వైద్యశాల బృందం వందలో 40 శాతం మంది వృధాగా వర్కర్స్ గా పని పాట లేని వారిగా ఏదో చేస్తున్నామని పేదలకి వైద్యం అందిస్తున్నామని ఇలా చెప్పుకుంటూ సమయం అంత వృధా చేసుకుంటూ కాలయాపన చేసుకుంటూ వైద్యశాలలో పనిచేస్తున్నట్టు నటిస్తున్న నటీమణులు నటులు వీరుపై ఎటువంటి యాక్షన్ ఉండవు ఎటువంటి రియాక్షన్ ఉండవు కనీసం పేదలకు వైద్యం అందించాలని మానవత్వం ఉండదు మనుషులుగా చంపేస్తున్న చచ్చిపోతున్న వీరి మనసు మాత్రం మారదు. అనేక రోగాలతో వైద్యశాలకు వస్తే వారిపైన వ్యంగ్యాస్త్రాలు చీదరింపులు బయటకు నెట్టటాలు అరవటాలు ఇలా అనేకమైన దృశ్యాలు కనిపిస్తూనే ఉంటాయి కళ్ళముందు మా దగ్గర మందులు లేవు కొన్ని లేవు బయట తెచ్చుకోండి బ్లడ్ టెస్ట్ లు బయట చేయించుకోండి అంటూ బొకాయింపు పేదోడికి వైద్యం అందిస్తున్న అంటూ దొంగ తిరుగుడు మాటలు దోచుకున్నది దాచుకో దాచుకున్నది దోచుకో ఒక పక్కన కొందరు హాస్పటల్ సంబంధించిన ఇంజక్షన్స్ టాబ్లెట్లు. సెలైన్స్. వారికి తగ్గట్టుగా తీసుకొని గుట్టుచప్పుడు కాకుండా బ్లాక్లో అమ్ముకోవడం ఇలా కాంట్రాక్టర్లను కాంట్రాక్టర్లకు దోచిపెట్టడం ప్రజాధనాన్ని వృధా చేయటం ఇలా చెప్పుకుంటూ పోతే ఒక పెద్ద సినిమా తలపించే గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో అనేకమైన సంఘటనలు ఇక్కడ ఎన్నో సినిమాలు తీయబడును ఎన్నో కథలో రాయబడును ఎంతోమంది కథానాయకులను పరిచయం చేయబడును ఎంతోమంది హీరోలను హీరోయిన్స్ ను ఎంతోమంది విలన్స్ ను ఎంతోమంది ఆర్టిస్టులను ఉచితంగా తయారుచేసి రోగులకు సినిమా చూపించబడును టిక్కెట్ ఫ్రీ అంటారు లేకపోతే లేదంటారు వారి ఇష్టం ఏది చెప్తే అది ఇలా అనేక స్టోరీలు కలిగిన జిజిహెచ్ పేరు గాంచిన సమగ్ర వైద్యశాల ఓ పక్కన దైవంగా భావించే డాక్టర్స్ కష్టతరం తోటి పేదలని అక్కున చేర్చుకుని వారికి కావలసిన వైద్యం అందిస్తున్న ఎంతో మంది దేవుళ్ళు దేవతలు ఉన్నప్పటికీ వారి దగ్గరికి వెళ్లే లోపు ప్రాణాలు గాల్లో పోవాల్సిందే మనం చూస్తున్నాం అనేక సందర్భాల్లో జిజిహెచ్ లో ఎవరికి అంతు పట్టని కేసులను కూడా ఆపరేషన్లు కూడా చేసిన ఘనత మన జిజిహెచ్ ఉంది ఇంత పేరుగాంచిన జిజిహెచ్ కీ ఇప్పుడేమైంది మానవత్వం చచ్చిపోయిందా లేక ఎవరైనా హాస్పటల్ మార్చేస్తున్నారా లేక ఆలోచిస్తున్నారా? పట్టించుకుంటున్నారా పట్టించుకున్నట్టు నటిస్తున్నారా ఒక పక్కన పడగొట్టటాలు ఓ పక్కన కట్టడాలు వ్యర్ధాలుగా ఉంటున్నటువంటి మిషన్లు మరియు సామాగ్రి నీ కొంచెం చెడిపోతే పక్కన పడేయటం ఎంతో వ్యర్ధాలుగా పని చేయాల్సినటువంటి మంచాలు పనిచేయవు బెడ్స్ సరిగా ఉండవు కుర్చీలు ఉండవు టేబుల్స్ ఉండవు పేదోడికి కావలసిన అన్నీ కూడా మూలన పడేసిన వైనం కుప్పలు తెప్పలుగా వైద్యశాలలో ఉన్నటువంటి పరికరాలు చూస్తుంటే పనిచేయట్లేదు పనిచేయట్లేదు అంటూ పక్కన పడేస్తున్న వైనం వారి వస్తువులు కాదు కదా వృధా చేస్తారు రిపేరు చేయిస్తే ఉపయోగపడతాయి అని తెలిసిన పట్టించుకోని డాక్టర్స్ సూపర్నెంట్ పేషెంట్లు ఎంతమంది వచ్చినా చూడటానికి స్టాప్ నైటు పగలు వందల కొద్ది పని చేస్తూనే ఉంటారు పని చేస్తూ ఉన్నట్టు నటిస్తుంటారు మీరు చూడాలి లేదా దగ్గరగా అనుభవించాలి అప్పుడు తెలుస్తుంది బాధ ఏంటో బాధ వచ్చిన వాళ్ళకి బాధను ఎక్కువ చేసే బలి చేసే మానవత్వం లేని మనుషులు క్రమశిక్షణ కరువై చెప్పేవారు లేక వైద్యం దేవునితో సమానమని తెలిసిన సమస్యల్లో ఉన్న రోగంతో వచ్చినటువంటి వారిని బ్రతికిచ్చేది దేవుడైతే ఆ దేవుడే డాక్టర్ అయితే వారికి మానవత్వం ఉండి మనుషులకు వైద్యం అందించాలని మానవత్వం మరిచిపోయి సొల్లు కబుర్లు సోది ముచ్చట్లు పని పాట లేనట్లుగా తిరుగుతున్నటువంటి వైద్యశాలలో పనిచేస్తున్నటువంటి వారు గొప్పగా చెప్పుకుంటున్నటువంటి ఎంతోమంది సూపర్నెంట్లు మేము అది చేశాం మేము ఇది చేశాం మంటూ రోగులు ఎక్కువగా క్రౌడ్ ఎక్కువ అవుతున్న మేము వారిని ఆదరిస్తున్నాం వారికి వైద్యం అందిస్తున్నాం అని చెప్పుకుంటున్న వైద్య బృందం ఇకనైనా కళ్ళు తెరవాలి ఎక్కడ ఏం జరుగుతుందో పరిశీలన చేయాలి. ఎవరు డ్యూటీ సరిగ్గా చేస్తున్నారో కళ్ళు తెరవాలి వారిని క్రమశిక్షణలో పెట్టాలి పేదవాడికి అందని ద్రాక్ష లాగా ఉంటున్నటువంటి వైద్యాన్ని అందించాలి సక్రమంగా వారికి గైడ్ చేయాలి వారి సమస్యను డాక్టర్కు చేరే విధంగా మోటివేషన్ చేసి ఆ విధంగా సెక్యూరిటీ దగ్గర నుంచి మొదలుకొని స్థాపు ప్రతి ఒక్కరికి కూడా మానవత్వం మనిషి తత్వం తెలిసే విధంగా వారికి ఖచ్చితమైన వైద్యం అందించే విధంగా విధివిధానాలు మార్చి పేదోడికి అందని వైద్యాన్ని అందే విధంగా చేసి రాష్ట్రంలోనే పేరుగాంచిన జిజిహెచ్ ఆస్పత్రి ప్రపంచ దేశాలలో నిలవాలని ఆ విధంగా తీర్చిదిద్దాలని ఎవరైతే రోగులు ఇక్కడికి వస్తున్నారో ఆ రోగులకు వైద్యం అందుతుంది వైద్యం ఇక్కడికి వస్తే సమస్యలు తీరతాయి వైద్యం బాగా చేస్తారు రోగాలు తగ్గుతాయని వారికి సంపూర్ణమైన విశ్వాసాన్ని కలిగించి వారికి అప్పుడు ఇప్పుడు ఎప్పుడైనా ఒకప్పుడైనా అన్ని పరీక్షలు అందే విధంగా ఒక క్రమపద్ధతిలో అర్థమయ్యేలాగా రూపకల్పన చేసి ప్రతి సమస్యకు పరిష్కారం దొరికే వరకు పెద్ద మనసు చేసుకొని డాక్టర్స్ కానీ స్టాఫ్ . కాంపౌండర్స్ స్టాప్ బాయ్స్ గర్ల్స్ ఇలా అందరూ కోఆర్డినేటర్ చేసుకొని పేదలకు వస్తున్నటువంటి రోగులకు ఖచ్చితమైన వైద్యం అందించి మానవత్వాన్ని మనుషుల తత్వాన్ని నింపుకొని ఒక దేవాలయం గా భావించి ఈ యొక్క హాస్పటల్ ని చిరస్థాయిగా ప్రజలు గుండెల్లో ఉండే విధంగా చూడాలని కోరుకుంటూ మీ సామాన్యుడిగా మీకు వినయంగా నమస్కరిస్తున్నాం

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, Printed at M/S MARPU PUBLICATION,# /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15, NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P.). Cell:9398156948,REG.RNI: APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com